WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 08 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 99
పేజీలు: 08 | వెల: రూ.2:00



## వక్ఫ్ బిల్లుపై పిటిషన్లు..

### అత్యవసర విచారణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 7(సాక్ష్యం): వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించడానికి అత్యున్నత ధర్మాసనం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సుప్రీంకోర్టు

మిగతా 2 లో..



## మద్యం అమ్మకాల జోరు

### భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం

హైదరాబాద్,ఏప్రిల్ 7(సాక్ష్యం): తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం

మిగతా 2 లో..

# మార్కెట్లో మండే మంటలు

- భారీగా నష్టపోయిన సూచీలు
- సెన్సెక్స్ 3వేలు పతనం
- నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం

ప్రపంచ మార్కెట్లే కాదు భారత స్టాక్ మార్కెట్లు కూడా ఎవరూ ఊహించని విధంగా పడిపోయాయి. నిన్న కోటి రూపాయల ఫోర్ట్ ఫోలియో ఉన్న వాళ్లకు ఇవ్న యాభై, అరవై లక్షలు ఉండటం కూడా గగనంగా మారింది. ఇలాంటి వారి గుండెల్లో రాయి పడినట్లే. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఇలాంటి బాధల్ని మార్చిపోయేలా మీమ్స్ వైరల్ చేస్తున్నారు.



ముంబై,ఏప్రిల్7(సాక్ష్యం): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే

మిగతా 2 లో..



## కనుల పండుగగా రామయ్య

# పట్టాభిషేకం

### పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్0 7,( సాక్ష్యం న్యూస్ ) కళ్యాణ రాముడు రారాజుగా మారారు. తక్కువేమీ మనకు రాముడు ఒక్కడుండు వరకు అంటూ భక్తుల శ్రీరామ నామస్మరణలు మిన్నంటాయి. అర్చకుల వేద మంత్రోచ్చారణతో మిథిలా ప్రాంగణం పులకించింది. దక్షిణ అయోధ్యపురి భద్రగిరి భక్తులతో అలరారింది. సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పట్టాభిషేకం వేడుక నేత్రపర్వంగా సాగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ ఈ మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వేడుకలైన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం తదితర మహోత్సవాలకు హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకంతో వెనుదిరిగింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని మిథిలా ప్రాంగణంలో శ్రీరామ

మిగతా 4 లో..

## ఎమర్జింగ్ టెక్నాలజీస్' హబ్‌గా

# తెలంగాణ



## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

- ఫ్యూచర్‌సిటీ, స్కిల్‌వర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు
- సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,ఏప్రిల్7(సాక్ష్యం): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు. ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు

మిగతా 2 లో..

## గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం

- గోదావరి-బనకచర్లపై సుదీర్ఘ చర్చ
- ప్రాజెక్టు వివరాలు దాస్తున్నారని తెలంగాణ ఫిర్యాదు

హైదరాబాద్,ఏప్రిల్7(సాక్ష్యం): హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. గోదావరి-బనకచర్ల గురించి తెలంగాణ నీటి పారుదల అధికారులు ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు వివరాలు దాస్తున్నారని వారు నిరసన తెలిపారు. జీఆర్ఎంబీకి కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలవుతుందని.. అయినా కూడా తమకు సమాచారం ఇవ్వలేదన్న తెలంగాణ అధికారులు తెలిపారు.



## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

- గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు
- పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 7(సాక్ష్యం): పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హారిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు.

మిగతా 3 లో..





# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

### కంచె గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

- హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహారణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సీఎం భట్టి
- టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ
- భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

హైదరాబాద్,ఏప్రిల్ 7(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్

మిగతా 2 లో..

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

### మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె
### టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్ 7(సాక్ష్యం): ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టిసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది.

మిగతా 2 లో..



# సంపాదకీయం

## రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# మార్కెట్లో మండే మంటలు



మొదటిపేజీ తరువాయి..

భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాకులు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం



మొదటిపేజీ తరువాయి..

తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే పక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు. హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

## వక్ఫ్ బిల్లుపై పిటిషన్లు..

మొదటిపేజీ తరువాయి..

సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జమియత్ ఉలమాయె హింద్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఇతర ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా దాఖలు చేసిన పిటిషన్లను పరిశీలించిన సుప్రీంకోర్టు బెంచ్, వాటి అత్యవసర విచారణకు అంగీకారం తెలిపింది. "కేసులను అత్యవసర విచారణకు



చేపట్టాలని మౌఖికంగా ధర్మాసనాన్ని కోరితే చెల్లదు. సమగ్ర వివరాలతో లేఖ లేదా మెయిల్స్‌ను న్యాయవాదులు పంపాల్సి ఉంటుంది" అని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. దీనికి న్యాయవాది కపిల్ సిబల్ బదులిస్తూ "మేం ఆ ప్రక్రియను పూర్తి చేశాం" అని చెప్పారు. "అయితే నేను ఆ లేఖలను మధ్యాహ్నం చూసి, తగిన నిర్ణయం తీసుకుంటాను. వాటిని లిస్ట్ చేయిస్తాం" అని సీజేఐ వెల్లడించారు.

## మద్యం అమ్మకాల జోరు

మొదటిపేజీ తరువాయి..

రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు- సరపరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సేల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.




# ఎమర్జింగ్ టెక్నాలజీస్' హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.




# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

మొదటిపేజీ తరువాయి..

అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.



# అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

## నేడు ఇందిరాపార్క్ వద్ద కవిత దీక్ష

హైదరాబాద్,ఏప్రిల్ 7(సాక్ష్యం):
అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది.

ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం



చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

### మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

హైదరాబాద్, ఏప్రిల్7(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## దిల్‌సుఖ్ నగర్ పేలుళ్లపై నేడు తీర్పు

హైదరాబాద్,ఏప్రిల్ 7(సాక్ష్యం): దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారంతెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది.



2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## మహిళలపై లైంగిక వేధింపులు సర్వసాధారణం

### హోంమంత్రి పరమేశ్వర వివాదాస్పద వ్యాఖ్యలు

బెంగళూరు,ఏప్రిల్ 7(సాక్ష్యం): కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన బెంగళూరు లాంటి పెద్ద నగరంలో వీధిలో ఒక మహిళపై లైంగిక వేధింపులకు గురి కావడం లాంటి ఘటనలు తరచుగా జరుగుతాయని పేర్కొన్నారు. అయితే, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నేను ప్రతిరోజు పోలీసులకు చెబుతునే ఉంటా.. ఇటీవల జరిగిన ఓ ఘటనపై నేటి ఉదయం కమిషనర్‌తో చర్చించాను.. ఇక్కడ కొన్ని సంఘటనలు జరిగినప్పుడు ప్రజల దృష్టి వాటి మీదకి మళుతుందన్నారు. కానీ, పోలీసులు 24గంటలు పని చేస్తున్నారు..లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే, మంత్రి పరమేశ్వర చేసిన వ్యాఖ్యాలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్ ఇస్తున్నారు. అయితే, ఏప్రిల్ 3వ తేదీన తెల్లవారుజామున సుద్దగుంటేపాల్యలోని భారతి లేఅవుట్‌లోని ఒక వీధిలో నడుస్తున్న ఇద్దరు మహిళల దగ్గరకు వెళ్లిన వ్యక్తి.. వారిలో ఓ మహిళ పట్ల తాకిన తర్వాత అక్కడి నుంచి పారిపోతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ సంఘటనతో ఆశ్చర్యపోయిన ఇద్దరు మహిళలు అక్కడి నుంచి దూరంగా వెళ్ళిపోతున్నట్లు- ఆ వీడియోలో కనిపిస్తుంది. కానీ, బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయకపోయినా.. ఈ సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో బెంగళూరు పోలీసులు కేసును సుమోటోగా స్వీకరించి.. సెక్షన్ 354ఇ కింద కేసు నమోదు చేశారు.

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బీజేపీ
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్7(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం



జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

## టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

హైదరాబాద్, ఏప్రిల్7(సాక్ష్యం): మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్ధవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్



కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఓసి, బిపిసిఎల్ మరియు హెచ్‌పిసిఎల్ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

### కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు

హైదరాబాద్, ఏప్రిల్7(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ. 1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్



ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం ఢిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ. 350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ. 1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# అవును నేను కుక్కనే..

## కెసిఆర్‌కు విశ్వాసమైన కుక్కను

## కడియం వ్యాఖ్యలపై మండిపడ్డ పల్లా

జనగామ,ఏప్రిల్ 7(సాక్ష్యం): అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాదని మాజీమంత్రి కడియం శ్రీహరికి స్పష్టంచేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సె-టైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలా పనిచేస్తానని తెలిపారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్, ఏప్రిల్7(సాక్ష్యం): రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24గంటల్లో బంగాళాఖాతంలో వాయువ్య దిశగా పయనించనున్నది. అనంతరం 48గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇవాళ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 13 వరకు రాష్ట్రంలో పలుచోట్ల అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - చేర్యాల**
చిరునామా - సర్వే నం. 1339, కొత్త ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర
చేర్యాల - 506223, సిద్ధిపేట జిల్లా. .Email: ubin0820491@unionbankofindia.bank

**స్వాధీనం నోటీసు [నియమం-8(1)] (స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని నిబంధన 3తో కలిపి చదవబడిన సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా **రుణగ్రహీత: శ్రీ ఆరెళ్ల మహేష్, S/o** నర్సింహులు, ఇంటి నం. 9-42/19, కొమురవెల్లి గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా పిన్ కోడ్- 506355. **సహ-రుణగ్రహీత: శ్రీమతి ఆరెళ్ల శోభ, W/o** నర్సింహులు, ఇంటి నంబర్ 9-42/19, కొమురవెల్లి గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా, పిన్ కోడ్ - 506355 వారిని **రూ.23,67,743.03 (ఇరవై మూడు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల నలభై మూడు మరియు మూడు పైసలు మాత్రమే)** + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని 06.01.2025 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద క్రింద సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8తో చదవబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని **4 ఏప్రిల్ 2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/ హామీదారు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్ యొక్క **రూ. 23,67,743.03 (ఇరవై మూడు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల నలభై మూడు మరియు మూడు పైసలు మాత్రమే)** + వడ్డీ + దానిపై ఏవైనా ఇతర ఛార్జీలు మొత్తానికి లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామం & మండలంలో ఉన్న కొత్త H. నెం. 9-42/19 (కొత్తది) కు అనుగుణంగా సర్వే నెం. 226/B మరియు H.No.9-42/7 (పాతది) లోని మొత్తం 95.33 చదరపు గజాల విస్తీర్ణంలో నివాస భూమి & RCC భవనం. **సరిహద్దులు:** తూర్పు: కొండ విజయమ్మ బహిరంగ స్థలం, **పడమర:** కొంక విజయ్ కుమార్ బహిరంగ స్థలం, **ఉత్తరం:** చేర్యాల నుండి కొమురవెల్లి రోడ్డు, **దక్షిణం:** దాసరం గుట్ట.

**తేది: 04.04.2025**
**ప్రదేశం: చేర్యాల**
**అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**బైపాస్ సంగారెడ్డి (24641)**
ఇం.నం. 4-7-33, బైపాస్ రోడ్, సంగారెడ్డి
ఫోన్: : 9909998242. ,మెయిల్ : ubin0912379@unionbankofindia.bank

**అమ్మకం గురించి రుణగ్రహీతకు తెలియజేసే నోటీసు (30 రోజుల నోటీసు)**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 6(2)/8(6))**

తేది: **24.03.2025**

**రుణగ్రహీత(లు):1. దివంగత శ్రీ కుంచాల మాధవ S/O కుంచాల సుభా రావు,** H.No. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001. **మరణించిన శ్రీ కుంచాల మాధవ ఎస్టేట్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసుడు(లు): 3.a కుంచాల గౌరి W/o కుంచాల మాధవ,** H.No. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001 **సహ-రుణగ్రహీత(లు): 2. శ్రీ. కుంచాల రాజశేఖర్ S/O కుంచాల సుభా రావు,** H.No. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001.

**విషయం - సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్, 2002 ప్రకారం దివంగత శ్రీ కుంచల మాధవ S/O కుంచల సుభా రావుకు చెందిన ఆస్తిని బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి రాబట్టుకొనేందుకు అమ్మకం.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బైపాస్ సంగారెడ్డి బ్రాంచ్, హౌస్ నెం 4-7-33, బైపాస్ రోడ్, సంగారెడ్డి, తెలంగాణ - 502001 సెక్యూర్డ్ రుణదాత, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) కింద 06-01-2025 తేదీన డిమాండ్ నోటీసును జారీ చేశారు, అందులో నిర్దేశించిన సమయంలోపు బకాయిలను చెల్లించాలని మిమ్మల్ని కోరడం జరిగింది. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి 21-03-2025న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో పాటు చెల్లిస్తే, ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్:**

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి పట్టణం & జిల్లాలోని కల్వకుంటలో సర్వే నం. 203/5 (పాతది) & 203/3 (కొత్తది) ఓపెన్ ప్లాట్ నెం.51/పార్ట్/ఎ (65 చదరపు గజాలు) ప్లాట్ నం.51/పార్ట్/బి(135 చదరపు గజాలు) ఉన్న 200 చదరపు గజాలలోని భూమి మరియు భవనం యొక్క మొత్తం భాగం సరిహద్దులు: ఉత్తరం: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.50 & 49, తూర్పు: ప్లాట్ నెం.52, పశ్చిమం: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు.

**తేది: 08.04.2025**
**ప్రదేశం: బైపాస్ సంగారెడ్డి**
**అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## ప్రజావాణికి 35 దరఖాస్తులు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 07(సాక్ష్యం న్యూస్)

పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ






ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీ నిరుద్యోగ యువత రాజివ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 07(సాక్ష్యం న్యూస్):

జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి చిట్టిరెడ్డి రవీందర్ రెడ్డి ములుగు జిల్లాలో ఉన్న క్రిస్టియన్ మైనారిటీస్ కి సంబందించిన చర్చిల ఫాస్టర్స్ అందరితో సమావేశం



ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రాజీవ్ యువ వికాసం" పథకాము గురించి అవగాహనా పరిచి ప్రతి గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఈ అవకాశము అందజేయాలని కోరారు.

# విద్యార్థులను అభినందించిన మండల విద్య అధికారి

ఫిబ్రవరి 07, సాక్ష్యం:






యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో గాయత్రి హై స్కూల్ ఐఐటీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు .ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వలిగొండలో మండల ఎంఈవో భాస్కర్ మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు, టౌన్ లకు మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువుగా ఉండేది. ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాల దక్కింది అని కొనియాడారు. రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయపడుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో గాయత్రి హై స్కూల్ చైర్మన్ తోటనరహరి ,వైస్ చైర్మన్ పనుమట్టి మురళీధర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి ,వైస్ ప్రిన్సిపల్ కొంతం బిక్షపతి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర వెంకటేశం, ప్రిన్సిపల్ అనురాధ , కవిత ఐఐటీ ఉపాధ్యాయులు ముత్యాల స్వామి ,సాయి తేజ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి భావితరాలకు తెలియజేయడమే లక్ష్యం

## గవర్నర్ జిష్ణుదేవ వర్మ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 0 7 ,(సాక్ష్యం న్యూస్ ):

గిరిజన సంస్కృతిని భావితరాలకు









తెలియజేయడమే లక్ష్యంగా ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు. సోమవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూగిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పిఓ కు తెలిపారు. ట్రైబల్ మ్యూజియంను మరింత ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలనీ అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు.ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివితీర భోజనం చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు , తదితరులు ,పాల్గొన్నారు.

# కనుల పండుగగా రామయ్య పట్టాభిషేకం

మొదటిపేజీ తరువాయి..


పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. ముందుగా రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం జరిపారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకొచ్చారు. భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసుకొచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారు ఆశీనులయ్యారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింప చేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. ఋగ్వేదము, యజుర్వేదం, సామవేదం, ఆదరణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణములు గావించారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు.

11 శ్లోకాలను పట్టించి స్వామివారికి హారతి ఇచ్చారు. అర్చక స్వాములు భక్తులచే పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులు మహోత్సవాన్ని ఆద్యాంతం తిలకించారు. తొలుత రామాలయంలో గవర్నర్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకానికి దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపీఎస్ కీలక భూమిక పోషించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి ,తదితరులు,పాల్గొన్నారు.

# ఘనంగా బొబ్బిళ్ళ కాళేశ్వర్, జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం

చౌటుప్పల్(సాక్ష్యం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్ ఉపాధ్యక్షుడు బొబ్బిళ్ళ



కాళేశ్వర్ - జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి మిత్రులు, సోదరులు, అభిమానులు వారి నివాస గృహంలో కేక్ కట్ చేపించి శాలువా తో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ద్వారా కూడా వారి యొక్క మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలి

## 17న చలో ఇల్లందు తరలిరండి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 07 (సాక్ష్యం న్యూస్):

ఆదివాసి తుడుం దెబ్బ బహిరంగా సభను విజయవంతం చేయాలని



తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసీ నెమలి నర్సయ్య మాదిగలు అన్నారు ఏటూరు నాగారం సబ్ డివిజన్ కేంద్రంలో ఐటీడీఏ ప్రాంగణంలోని కొమరం భీం విగ్రహం ముందు వట్టం జనార్ధన్ ఆదివాసి తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసీ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ,లు హాజరై మాట్లాడుతూ పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ పోరాటంతో గత సం.,రం ఆగస్టు ఒకటో న సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ ఉపకులాల్లో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్టీ వర్గీకరణ పై కమిషన్ నియమించాలని షెడ్యూల్ తెగలలో విద్య ఉద్యోగ సంక్షేమ ఉపాధి, రాజకీయాల్లో ఒకే వర్గానికి సంబంధించిన వారు రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఉద్యోగ అవకాశాల్ని పొందుతున్నారని 33 తెగల్లో ఉన్న అత్యంత వెనుక బడిన ఉన్న ఆదివాసి కోయ ఉప కులాలు, ఆదివాసి నాయకపోడ్ లు నష్టపోతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లో షెడ్యూల్ కులాలలోని 59 కులాలను ఉపకులాలతో ఆ కులాలలో అసమానతలు ఉన్నట్టుగానే షెడ్యూలు తెగలలో ఒకటి రెండు తెగలు మాత్రమే అన్ని రంగాలలో ముందు ఉన్నాయని మిగతా 32 31 తెగలకు అన్ని రంగాలలో నష్టం జరుగుతుందని నేటికీ ఆదివాసితులలో పదవ తరగతి కూడా చదవని తెగలు ఉన్నాయంటే భారతదేశాన్ని కే అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు దాని కనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూలు తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి షెడ్యూలు తెగలను ఏ బీసీలుగా వర్గీకరించి వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 5 వ షెడ్యూల్ ను అనుసరించి ఆదిమ మూలవాసులైన ఆదివాసి తెగలకు పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్టీ వర్గీకరణ కమీషన్ నియమించి ఆదివాసి తెగలకు సంపూర్ణ న్యాయం చేకూర్చాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోఆదివాసీ నాయక పోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పోలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్యనాయక పోడ్, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ పోశెట్టి అనసూర్య తుడుం దెబ్బ మహిళా విభాగం ములుగు జిల్లా అధ్యక్షురాలు పూణెం నాగేశ్వరరావు అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న, తుడుం దెబ్బ జిల్లా నాయకులు ఏంపల్లి జాషువా మాదిగ మండల అధ్యక్షులు తుడుం దెబ్బ నాయకులు చర్పలలిత సోలం లక్ష్మీ నరసమ్మ కోరెం శేశికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలి

కోదాడ ఏప్రిల్ 7 (సాక్ష్యం):

ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు కోరారు. పట్టణంలో హుజూర్నగర్ రోడ్డులో నూతనంగా ప్రారంభమైన రుచి రెస్టారెంట్ ను సోమవారం ప్రారంభించారు. రెస్టారెంట్ నిర్వాహకులు ఓరుగంటి శ్రీను, బండారు సాంబశివరావును ప్రత్యేకంగా అభినందించారు. కోదాడ మాజీ సర్పంచ్ ఎర్రనేని వెంకటరత్నం బాబు,జిల్లా






ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ కత్రం శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తెల్లాకుల వెంకటేశ్వర్లు, షేక్ శ్రీను, వెంపటి మధు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తదానం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :

జనగామ అమ్మ ఫౌండేషన్ పిలుపుమేరకు జనగామ జిల్లా ఆసుపత్రిలో సోమవారం రోజున రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా కాన్రాజు రవి,నక్క వాని గూడెం గ్రామం బచ్చన్నపేట మండలం 9వ సారి రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు గారు మాట్లాడుతూ జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తనిధి ఏర్పాట లక్ష్యంగా జనగామ జిల్లా ఆసుపత్రిలో మరియు మాతా శిశు ఆసుపత్రిలో యాక్సిడెంట్ అత్యవసర ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉంటుంది జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి



ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయవలసిందిగా పిలుపుమేరకు ఈరోజు కాన్రోజు రవి గారు రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు ప్రతి ఒక్కరు రక్తదానం చేయవలసిందిగా కోరుతూ ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవలసిందిగా ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో రమేష్ కుర్మా,హాస్పటల్ సిబ్బంది పూర్ణచందర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శాసన మండలిలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

## పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో సోమవారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం కార్యక్రమంనిర్వహించబడింది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు హాజరై, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ ఏప్రిల్ 7( సాక్ష్యం)

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని దేగబాబు ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ



చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు 470 చెక్కులకు గాను నాలుగు కోట్ల 70 లక్షల 54, 520 మంజూరైనట్లుగా తెలిపారు. వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జిల్లా సీతారాం రెడ్డి తొగర్రాయి దేవాలయం కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు సుమన్ రెడ్డికార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు అవగాహన సదస్సు

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 07 (సాక్ష్యం న్యూస్)

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి హైవే రోడ్ల పైన ఎక్కువగా ప్రమాదాలు జరుగుచూ తమ విలువైన ప్రాణాలను కోల్పోవు చున్న%శీ%దున, ప్రజలకు అవగాహన కల్పించి రోడ్డు భద్రతా ప్రామాణికలు పాటించుటకై ఒక కమిటీ నియమించుకొని వారి సలహాలు తీసుకొనుటకు గాను, శ్రీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ అధికారి నల్లగొండ ఆదేశాను సారముగా సోమవారం కోదాడ-జడ్చర్ల ఎన్ హెచ్ 167 రహదారి తుంగపాడు గ్రామ పరిధిలో మిర్యాలగూడ





డి.ఎస్.పి రాజశేఖర రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్ ల ఆధ్వర్యములో కార్యక్రమము ఏర్పాటు చేసి, అవగాహన కల్పించుటకు నల్లగొండ నుండి వచ్చిన రోడ్డు సేఫ్టీ వారితో ఏర్పాటు చేసి, డ్రైవర్ లకు అవగాహన కల్పించి, కమిటీ వారు సూచించిన చర్యలను చేపట్టుటకు రోడ్డు ఇంజనీరింగ్ విభాగం వారి సహాయం తీసుకొని ప్రమాదాలు జరగకుండా నివారించడం జరుగుతుంది. కార్యక్రమములో ఎస్ ఐ.లక్ష్మయ్య మిర్యాలగూడ రూరల్, పి సి ప్రభాకర్ రెడ్డి, నాగరాజు లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ):

మానవతా దృక్పథంతో సంప్రదాయాన్ని అనుసరించి సేవ సహయోగ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రోజు 61 వ డివిజన్ ఫాతిమా నగర్ వడ్డేపల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం దగ్గర వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్



అసోసియేషన్ మహాత్మా గాంధీ స్మారక వైద్య శాల రక్తనిధి కేంద్రం వరంగల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన వారికి రక్తానికి కొరత లేకుండా చూడాలని లక్ష్యంతో స్వచ్ఛందంగా రక్తాదానం చేయాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవ చేయాలనే ధ్యేయంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్నీ దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు.భారతదేశంలో ప్రతి రెండు సెకన్లలో ఒక వ్యక్తికి రక్తం అవసరం పడుతుంది. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, తక్కలపల్లి సాగరిక రావు, మేజిషియాన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నాగరాజు, మండల సమ్మయ్య, నాయిని లక్ష్మా రెడ్డి, కూరాకుల భారతి, లహరి, అనుకోటి పున్నం , శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహా సభలు విజయవంతం చేయాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 07 (సాక్ష్యం న్యూస్)

ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పొడెం బాబు అన్నారు సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ,ప్రాంగణంలోని కొమురం భీమ్ విగ్రహం వద్ద చలో జోడెన్ ఘాట్ కు తరలి పోదాం, కరపత్రాలను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ విడుదల చేశారు.ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 12,13,14 తేదీలలో కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుందని, ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రము లోని,అన్నీ జిల్లాల మండల కమిటీ డివిజన్ కమిటీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ బాద్యులు, మరియు అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయాలనీ, ఆదివాసీల,మనుగడ,ను కాపాడుకునేందుకు అస్తిత్వం కోల్పోతున్న,ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు,చట్టాలను జి, ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని,ఈ రోజు రాష్ట్ర కో కన్వీనర్ సిద్దబోయిన లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రము లోని ఆదివాసీల భవిష్యత్ తీవ్ర నిరాశ కు గురైందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని,ఆదివాసీల భూములు పరాయి కర్ణకు గురైనయని,ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని,ఆదివాసీల పై జరుగుతున్న



కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ మహా సభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి,పోడెం బాబు,కుంజ నారాయణ,జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి పోదేం నాగేశ్వర్రావు, చేర్ప రవీందర్,లు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం సన్న బియ్యం పథకం

### కోదాడ మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య

కోదాడ ఏప్రిల్ 7 (సాక్ష్యం)





రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి పేద బడుగు బలహీన వర్గాల అందరి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవెల్లి బాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ తోట శ్రీను, హనుమంతరావు, కంపాటి శ్రీనివాస్, కాళిదాసు వెంకటరత్నం, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, కొవ్వూరి వెంకట్రావు, యాకోబు, కంబాల ప్రసాద్, కొమ్ము వెంకటేష్, సన్నీరు మురళి, చింతలపాటి శేఖర్, పొనుగోటి సైదులు, పులి తిరుపతి బాబువెంకటేష్ పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జైసంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా నర్మేట మండలంలోని కన్నబోయిన గూడెం, వెల్లడం గ్రామంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగామ నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశం మేరకు నర్మేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ గారి అధ్వర్యంలో, నర్మేట మండల ఇన్చార్జిగా వచ్చిన మోటే శ్రీనివాస్ గారు పాల్గోని మాట్లాడడం జరిగింది. ఈకార్యక్రమంలో



కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, కిషన్ సేల్ మండల అధ్యక్షుడు చేవుల పర్శరాములు యాదవ్, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, సలహాదారులు వంగభూపాలు రెడ్డి, మహిళా మాజీ అధ్యక్షురాలు,మార్క చంద్రకళ, మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ బుర్రరాజు గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మంకెన మోహన్ రెడ్డి, మండల కోశాధికారి వాడపల్లి రాజు,మార్క భాస్కర్, అంగోత్ రవి నాయక్,వంగాల గోవర్ధన్ వినోద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మహేష్,చరణ్,వెల్దండ సోషల్ మీడియా, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోని విజవంతం చేయడం జరిగింది.

## పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని నూతన కాంగ్రెస్ పార్టీ



కార్యాలయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేసి పాలకుర్తి మండలంలో అత్యధిక సర్పంచులు ఎంపీటీసీలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే..

బోయిన్ పల్లి ఏప్రిల్ 7 (సాక్ష్యం న్యూస్):

గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఆరు గ్యారెంటీ లలో పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావోస్తున్న ఇంత వరకు ఉద్యమకారుల అంశం పై స్పందించకపోవడం, స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏప్రిల్ 21 న జరగబోయే ప్లీనరీ సమావేశానికి సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమాన్ని మల్కాజ్గిరి నియోజకవర్గ ఫోరం అధ్యక్షులు పుట్నాల కృష్ణ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఈరోజు బోయిన్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ప్లీనరీ సమావేశానికి ఆహ్వానిస్తూ. పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తన సహకారం ఎప్పుడూ ఉ



ంటుందని తెలియజేస్తూ ఉద్యమకారుల ప్లీనరీకి హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 134 డివిజన్ గౌరవ కార్పొరేటర్ విజయశాంతి ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండస్వామి అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దయానంద్ టఫ్ ప్రతినిధి భాస్కర్, శ్రీధర్ 1969 ఉద్యమకారుడు అదేపు శివ్ కుమార్, ఫోరం సభ్యులు సత్యనారాయణ, మంద శోభన్ బాబు, ముత్యాలు, బంగారు మల్లేష్ చారి, సుధీర్, సతీష్, వెంకటేష్, యాదవ్, సరిత, రమేష్ ఆంజనేయులు, గణేష్, శ్యాం కుమార్, శ్రీ పాల్, రమేష్ చారి హనుమాన్ చారి, జామ మహేందర్, చలిమల మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ):

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.



దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు.అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తోపుదర్తి సోదరుల వలలో చిక్కకండి

కుల రాజకీయాలను ప్రోత్సహించడం మానండి
జగన్ రాప్తాడు పర్యటనపై సునీత ఆగ్రహం

అనంతపురం,ఏప్రిల్7(సాక్ష్యం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటనపై స్పందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.. సంచలన వ్యాఖ్యలు చేశారు.. మరోసారి తోపుదుర్తి సోదరులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె... జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే రాప్తాడు వైసీపీ టికెట్ బీసీలకు ప్రకటించాలని డిమాండ్ చేశారు.. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన తప్పుడు మాటలు నమ్మి రాప్తాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.. ఇద్దరి మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి బ్రదర్స్ రాజకీయం చేస్తున్నారు.. లింగమయ్య మరణంపై మొదటిగా బాధపడిన వ్యక్తిని నేనే.. దాడి చేసిన వ్యక్తుల్ని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కూడా తరలించారు.. బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే. జగన్ మోహన్ రెడ్డి.. లింగమయ్య కుటుంబానికి ఏదైనా సాయం అందించు.. అంతేగాని తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాట విని బీసీ కులాల్లో చిచ్చు పెట్టకు.. ఇప్పటికైనా చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేయడానికి నేను ముందుంటాను అని స్పష్టం చేశారు. జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు.. జగన్‌ని రాకుండా ఆపే దమ్ము, ధైర్యం రెండూ ఉన్నాయి.. ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి కూడా ఉందన్నారు.. మా కార్యకర్తలు, నాయకులు కూడా అదే కోరుతున్నారు.. కానీ, మాకు సీఎం చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదన్నారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారు. వాహనాలు తనిఖీ చేసి.. మూడు వాహనాలకే అనుమతి ఇచ్చారు అని పాత ఘటనను గుర్తుచేశారు.. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ రెడ్డి వస్తున్నాడు.. ఇక్కడ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా బాధిత కుటు-ంబానికి సాయం చేయాలి.. ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ వస్తున్నాడు.. బీసీల మీద అంత ప్రేమ ఉంటే.. రాప్తాడు ఇంఛార్జ్‌ని బీసీకి ఇవ్వాలని సలహాఇచ్చారు. టీ-డీపీ నేతలు ఎక్కడా సంయమనం కోల్పోవద్దు.. ఎవరూ సహనం కోల్పోవద్దు అని సూచించారు.

## పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

అమరావతి, ఏప్రిల్7(సాక్ష్యం): ఊరబండి ప్రభాకర్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం న్యాయవాదిని వెంటపెట్టుకుని మరీ రూరల్ డీఎస్పీ కార్యాలయానికి వచ్చారు ప్రభాకర్ రెడ్డి. కాగా.. ఈ కేసులో మరో ముగ్గురికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాలకృష్ణారెడ్డి సహా ప్రభాకర్ రెడ్డి, చైతన్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ప్రభాకర్ రెడ్డి.. న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. కాగా.. గత పదిరోజులకు పైగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో ఉన్నారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ పోస్టింగ్‌లు పెట్టి పోలీసులకు సవాళ్లు విసురుతూ మరోవైపు పోలీసుల కంట పడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. మధ్యాహ్నం హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్‌లపై విచారణ జరుగనుంది. దీంతో హైకోర్టులో ఏం జరుగుతుంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఫిబ్రవరి 16న కాకాణిపై కేసు నమోదు అయ్యింది. క్వార్జ్ అక్రమాల కేసులో ఇప్పటికే మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ కాకాణి పరారీలో ఉన్నారు. కాగా.. కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామమైన తోడేరుకు అతి సమీపంలో వరదాయపాలెం గ్రామంలో అక్రమ మైనింగ్ జరిగింది.

30 ఏళ్లుగా రుసుం మైన్స్... మైనింగ్స్ నడుపుతుండగా.. కాకిణి వారిని బెదిరించి, భయపెట్టి పారిపోయేలా చేయడంతో పాటు రుసుం మైన్స్‌ను హస్తగతం చేసుకున్నారు. దాంతో పాటు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కూడా పెద్ద ఎత్తున క్వార్జ్ అక్రమ తవ్వకాలు సాగించారు. దాదాపు 61 వేల మెట్రిక్ టన్నులకు పైగా రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్జ్‌ను తవ్వేసి చైనా వంటి దేశాలకు ఎగుమతులు చేశారు. నెల్లూరు అక్రమ మైనింగ్‌పై ఫిబ్రవరి 16న కాకిణిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాల్సిందిగా పలుమార్లు నోటీసులు ఇచ్చారు. కానీ కాకాణి మాత్రం పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో కాకాణి విషయంలో పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. కాకాణి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో కాకాణి కదలికలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఇప్పటికే కాకాణికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. కనీసం నోటీసులను కూడా తీసుకోని పరిస్థితి. నెల్లూరులోని కాకాణి ఇంటికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసులకు అతికించారు. తర్వాత హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ కూడా మాజీ మంత్రి లేకపోవడంతో ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే మూడు సార్లు కూడా కాకాణి విచారణకు రాలేదు. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులు ఉన్నారు. వారిలో ఇద్దరు మాత్రమే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. కాకాణితో పాటు మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్7(సాక్ష్యం): రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎన్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## మాజీమంత్రి రజనిపై రైతుల ఫిర్యాదు

గుంటూరు,ఏప్రిల్ 7(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి విడదల రజినిపై వరుసగా ఫిర్యాదులు వెల్తున్నాయి.. మాజీ మంత్రి రజినిపై చిలకలూరిపేట పబ్లిక్ గ్రీవెన్స్ లో పసుమర్రు రైతులు ఫిర్యాదు చేశారు.. రజినితో పాటు ఆమె మామ, మరిదిపై కూడా ఫిర్యాదు చేశారు.. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో.. పసుమర్రులో రోడ్డును ఆక్రమించుకుని రజిని మామ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని.. ఆక్రమించుకన్న స్థలానికి గోడకట్టారని.. కానీ, కూటమి ప్రభుత్వం రాగానే విడదల రజిని మామ లక్ష్మీనారాయణ.. ఆ స్థలాన్ని పసుమర్తి పంచాయతీకి రాసిచ్చారు. మరోవైపు, విడదల లక్ష్మీనారాయణ కొడుకు రాము కోర్టుకెళ్లి స్టే తెచ్చారని ఫిర్యాదు చేశారు.. ఇక, పసుమర్రులో జగనన్న కాలనీ కోసం ప్రభుత్వం 200 ఎకరాలు పొలం కొనుగోలు చేసింది.. భూములు ఇచ్చిన రైతుల నుంచి లంచం తీసుకున్నారు. లంచం తీసుకున్న డబ్బుల్లో కొంత తిరిగిచ్చారు. ఇంకా నలభై లక్షలు ఇవ్వలేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు పసుమర్రు రైతులు..

# 11న ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం

హాజరుకానున్న సిఎం చంద్రబాబు
ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం

కడప,ఏప్రిల్ 7(సాక్ష్యం): ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్స వాల్లో ఈనెల 11న జరిగే కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు ఒంటిమిట్టలో పర్యటించారు... కడప జిల్లాఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సోమవారం సందర్శించారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో మంత్రుల బృందం రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్సీ బి.రాంగోపాల్ రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ లు పాల్గొన్నారు. వీరికి అర్చకులు టీ-టీ-డీ అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికినారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంటి మిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు-, ఆలయం వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించి పరిశీలించారు. దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.. దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కళ్యాణ వేదిక చేరుకుని అనంతరం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి.. కళ్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశర చేసి సలహాలు, సూచనలు ఇచ్చినారు.. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు,



టీ-టీ-డీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో.. ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా -కై-ంకర్యాలు నిర్వహించడం జరుగు తోందన్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకే.. ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నా యన్నారు మంత్రి ఆనం.. 12 కెటగిరీలకు చెందిన 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు మంచి అంద చేయడం జరిగిందన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ఎ÷-లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు- చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు- ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటు-వంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీ-టీ-డీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు- చేయడం జరిగిందన్నారు.

ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు-, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు-, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు-, కంట్రోల్ రూం ఏర్పాటు-, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు- మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. అన్ని ఏర్పాట్లు- సంసిద్ధం చేశామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టు-కునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాట్లు- జరుగుతున్నాయన్నారు.

# గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

**గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు**

**చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల**

**అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం**

విశాఖపట్టణం,ఏప్రిల్7(సాక్ష్యం): గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును



కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు.

అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ ప్రధాన దృష్టిసారించనున్నారు.

# ఆక్వాపై ట్రంప్ సుంకాల దెబ్బ

**రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం**
**ఆందోళనకు దిగిన రొయ్య రైతులు**
**క్రాప్ హాలిడే పాటించాలని నిర్ణయం**
**రైతులను ఆదుకోవాలని కేంద్రానికి చంద్రబాబు లేఖ**

అమరావతి,ఏప్రిల్ 7(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది.. అమెరికా నిర్ణయం అమల్లోకి వచ్చిన కొద్దిగంటల్లోనే రొయ్యల ధరలు దారుణంగా పడిపోయాయి.. విదేశాలకు ఎగుమతి అయ్యే రొయ్యలు ఒక్కో కేజీ కి 50 రూపాయల వరకు ధరలు పడిపోయాయి. దీంతో రొయ్య సాగు చేసే రైతుకు తీవ్ర నష్టం ఏర్పడింది. అమెరికా మార్కెట్లో ఆధారం చేసుకుని పశ్చిమ గోదావరి నుంచి ఏటా 18 వేల కోట్ల రూపాయల పైగా విలువచేసే రొయ్యలు ఎగుమతి అవుతూ ఉంటాయి. ఈ క్రమంలో ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమిస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఆక్వా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రానికి లేఖ రాసినట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల తో భారత్ ఒక్కటే కాదు ప్రపంచ దేశాలు నష్ట పోతున్నాయని, ప్రత్యామ్నాయ మార్గాల గురించి అధికారులు, ఆక్వా పరిశ్రమ ప్రతినిధులతోను సమావేశం అవుతామని సీఎం చంద్రబాబు తెలిపారు. అమెరికా సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు ఇచ్చేలా చూడాలని కేంద్రానికి రాసిన లేఖలో కోరారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు.

ప్రస్తుతం 20 కౌంట్, 30 కౌంట్, 40 కౌంట్ రొయ్యలు అమెరికాకు ఎగుమతి అవుతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఎగుమతి దారులు వాటిని కొనుగోలు చేయట్లేదు. మరొక ఐదారు రోజులు వేచి చూడాలనే ఆలోచనతో రైతులు పట్టుబడులు సాగించడంలేదు. ఇక 100 కౌంటు రొయ్యల ధరల సైతం కేజీకి 40 రూపాయల వరకు తగ్గు ముఖం పట్టాయి.. రొయ్యలు చెరువులో ఉన్నంతకాలం వాటికి మేత, మందులు, కరెంట్ ఖర్చులు రైతులకు తప్పవు.




చెరువులో వేసిన పిల్లలు 80 శాతం వరకు పెరిగితే పెట్టిన పెట్టు-బడులు తిరిగి వచ్చే పరిస్థితి ఉంటుంది. ఇప్పుడు 100 శాతం రొయ్యలు పెరిగినా.. ధరలు పడిపోవడంతో ఎకరానికి రైతుకు రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు నష్టం వచ్చేలా కనిపిస్తోంది. రిటైల్ షాపుల్లో సైతం రొయ్యల ధరల శాతం తగ్గినా కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో కనిపించడంలేదు. ఆక్వా సాగులో ప్రతి ఏటా ఎదురవుతున్న సమస్యలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి విపత్తులు, ప్రతికూల మార్కెట్ పరిస్థితులు రైతులకు ఊపిరాడకుండా చేస్తోంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు లక్ష పదివేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతుంది. ట్రంప్ అమెరికాకుఎగుమతయ్యే భారత ఉత్పత్తులపై సుంకాలువిధించటంతో ఇప్పటి వరకు ఆక్వా రంగంలోఉన్న సానుకూల పరిస్థితులు తల్లకిందులయ్యాయి. రొయ్య ధరలు తగ్గితే ఆ ప్రభావం ఇతర రంగాలపైన తీవ్రంగా కనిపిస్తుంది. రొయ్య పిల్లల తయారీ కేంద్రాలు, ఫీడ్, మందుల తయారీ కేంద్రాలు, ఐస్ ప్లాంట్లు-, చెరువుల్లో ఆక్సిజన్ ఫ్యాన్లు, మోటర్లు అద్దెకు ఇచ్చే వ్యాపారాలు ఇలా అనేక రంగాలు ఆహ్వానం పైన ఆధారపడి ఉన్నాయి. ఆక్వా రైతులను ఆదుకునేందుకు వీడు ధరలు తగ్గించాలని కొనుగోళ్లు చేపట్టాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రొయ్యల సాగుకి క్రాప్ హాలిడే ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. రొయ్యల సాగు తగ్గితే వీరందరికీ ఉపాధి కష్టమవుతుంది. ట్రంప్ రొయ్యల ఎగుమతి పై 26 శాతం పన్ను విధింపు చేయడంతో ఆక్వా రైతులు ఇప్పటికే రోడ్డెక్కారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పూలపల్లి వై జంక్షన్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రైతులను ఆదుకునే చర్యలు తీసుకోకుంటే జై భారత్ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలల పాటు క్రాఫ్ హాలిడే ప్రకటించినట్లు తీర్మానించారు. క్రాఫ్ హాలిడేలో పాలకొల్లు, నరసాపురం, ఆచంట రైతులు పాల్గొంటారని మాకు అనుబంధ సంస్థలైన తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రైతుల సైతం మాకు మద్దతుగా క్రాఫ్ హాలిడేకు సహకరించాలని కోరుతామని ప్రస్తుతం మూడు నెలలు ప్రకటించామని రానున్న రోజుల్లో ఇది 6 నెలలు సంవత్సరం వరకు అయిన ఫ్లాంట్లు- దిగి రాకపోతే కొనసాగిస్తామని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన మైనంపల్లి హనుమంతరావు

అల్వాల్, ఏప్రిల్ 7 (సాక్ష్యం న్యూస్): అల్వాల్ సర్కిల్ ఇందిరాగాంధీ బొమ్మ దగ్గర ఆహార హోటల్ ఎదురుగా




దివంగత నేత గణేష్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయిరాం గౌడ్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు. కార్యక్రమంలో బొల్లారం 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, అల్వాల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఉదయ్, లక్ష్మీకాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గజ్జెల సాంబయ్య - సరోజనల కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, యువ నేతాజీ ఫౌండేషన్



ప్రధాన సభ్యుడు గజ్జెల సుమన్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు గజ్జెల సాంబయ్య - సరోజన, భార్య గజ్జెల సుమలత, కుమార్తె గజ్జెల సుహాన్సిల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 395వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్జెల సుమన్, గజ్జెల సుమలత, గజ్జెల సుహాన్సి , గజ్జెల సాంబయ్య , గజ్జెల సరోజన, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మండల భూపాల్ , మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో సోమవారం డి వై ఎఫ్ ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత , కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కబడ్డీ టోర్నమెంట్ ను



ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని అన్నారు. ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలన్నారు. అంతేకాదు క్రీడలతోనే ఉజ్వలమైన భవిష్యత్ ను పొందుతారని అన్నారు. క్రీడల వల్ల మానసికంగా ఉల్లాసంగా ఉండడమే కాకుండా మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని, అదేవిధంగా డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించాలని ఆలోచనతో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ వద్దకు వెళ్లి విషయం తెలిపిన వెంటనే వారు సానుకూలంగా స్పందించి యువత చెడు దారి పట్టుతున్న ఈ రోజుల్లో మీలో ఇలాంటి ఆలోచనలు రావడం గర్వించదగ్గ విషయమని మీరు ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మమ్మల్ని ముందుకు నడిచేలా ప్రోత్సహించి ప్రథమ బహుమతిగా రూ.10,116 లు అందజేస్తూ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా కల్పించి మా ఆహ్వానం మేరకు విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా డి.ఈ విజయ్ రూ. 5,015 రూపాయలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, కొండేటి కళాధర్, గొడిషాల వెంకన్న, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న గౌడ్, కాలేరు వెంకన్న, కందుకూరి దాస్, తీగల సునీత , మేన్పు పద్మ , వల్లాల రాజేందర్ , వల్లాల శ్రవణ్ , అనిల్ , శాల్వా సుమన్ , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రలు ప్రతి ఒక్కరూ జయప్రదం చేయండి

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్: రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా సోమవారం రోజున జనగామ





మండలం ఎల్లంల, సిద్దెంకి మరియు పెద్దరంచెర్ల గ్రామాలలో సన్నాహ సమావేశం మరియు పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా డిసీసీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన , జనగామ మండల కో ఆర్డినేటర్ డి సి సి వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహా రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ గారు, టిపిసిసి మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ ,డాక్టర్ సేల్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజమౌళి గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాని ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడిన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి గారు జనగాం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్ గారు, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి , జనగాం జిల్లా కోఆర్డినేటర్ నీలం పద్మ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, ఎస్ సి సేల్ జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ మిద్దపాక సిద్దులు, సేవాదళ్ ప్రభాకర్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య, డైరెక్టర్ వంగల మల్లారెడ్డి , ఏఎంసీ డైరెక్టర్స్ నామాల శ్రీనివాస్, బానోత్ బన్ని నాయక్ ,మాజీ మండల అధ్యక్షుడు చిర్ర సత్యనారాయణ రెడ్డి , జిల్లా నాయకులు గుండా శ్రీధర్ రెడ్డి బడిక కృష్ణస్వామి, వల్లల మల్లేష్, దుర్గేష్ , చిర్రా హనుమంత్ రెడ్డి, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, తుపాకుల రాములు, చింతకింది మురారి బక్క శ్రీనివాస్, కల్నే ఉప్పలయ్య ఎల్లంల గ్రామ పార్టీ అధ్యక్షులు బండ విజయ్ ,సిద్దంకి గ్రామ పార్టీ అధ్యక్షులు బిక్షపతి , పెద్దరామచర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు రహీం , కొన్నే కిష్టయ్య, జినుకల రాజు,పల్లె సురేష్ ,రాజు, అరవింద్ ,రాజేష్, శీను, పవన్, రాకేష్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపేసే చరిత్ర వాళ్లది.. పనులు చేసే చరిత్ర మాది

### కడియం పై మండిపడ్డ జనగామ ఎమ్మెల్యే పల్లా

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.."పక్కన ఉన్న వాళ్లేమీ చేయలేదు. ఉన్న పనులన్నీ ఆపేశారు," అంటూ ఘాటుగా విమర్శలు గుప్పించారు.. ఘన్‌పూర్‌కు మున్సిపాలిటీ వస్తే ఆపేసారు, డిగ్రీ కాలేజీ ఆపేసారు, లిఫ్ట్ ఇరిగేషన్ ఆపేసారు, 100 పడకల ఆస్పత్రిని ఆపేశారు. నవాబ్‌పేటకు లైనింగ్ వస్తే దాన్ని కూడా ఆపేశారు. ఆపేసే చరిత్ర వాళ్లది.. పనులు చేయడమనే చరిత్ర మనది," అంటూ మండిపడ్డారు. ఇటీవల తనను "బొచ్చు కుక్క" అనేలా మాట్లాడిన కడియంను పల్లా గట్టిగానే తిప్పికొట్టారు. "అవును నేను కుక్కనే..నా ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే, వారిని కాపాడేందుకు కాపలా కుక్కగా ఉంటాను. నీలాగా గుంట నక్కను మాత్రం కాదు," అని పల్లా స్పష్టంగాచెప్పారు.అటవీ భూములపై జరుగుతున్న ఆక్రమణల గురించి కూడా స్పందించారు.ముసలితనానికి అటవీ




భూముల మీద కన్నేస్తున్నారు. ఒకరిపై 25 ఎకరాలు, మరొకరిపై మరో 25 ఎకరాలు ఆ భూములను కాపాడటానికి నేను రేసు కుక్కలా ఉంటానానని హెచ్చరించారు.కేసీఆర్ గారికి, బీఆర్ఎస్ పార్టీకి విశ్వాసం ఉన్న కుక్కను. ప్రజలను కాపాడటంలో ఎప్పుడూ ముందుండే లక్షణాలు నాకు ఉన్నాయి. నిన్ను ఎదుర్కొనే గుణాలు కూడా నా వద్ద ఉన్నాయంటూ చివర్లో కడియంకు గట్టి హెచ్చరిక చేశారు.ఎవరు ఏమి చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు. ప్రజల పక్షాన అడుగడుగునా నేనున్నా," అని పల్లా స్పష్టం చేశారు.

## జై బాబు- జై భీమ్-జై సంవిధాన్ అభియాన్ పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

కంటోన్మెంట్ ఏప్రిల్ 7 (సాక్షి న్యూస్): బీజెపి దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టి జై బాపు- జై భీం- జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర ను ఎమ్మెల్యే శ్రీగణేష్ నాయకత్వంలో ఈ రోజు కంటోన్మెంట్ 4 వ వార్డులోని గాంధీ కాలనీ గాంధీ విగ్రహం నుంచి పికెట్ లోని అంబేద్కర్ విగ్రహం వరకూ నిర్వహించారు. బిజెపి చేస్తున్న మత రాజకీయాలు దేశాన్ని ముక్కలు చేస్తుందని, నినాదాలతో ప్రజలను మభ్యపెడుతూ జనాలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. ఆ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం అత్యంత పవిత్రమైన




రాజ్యాంగాన్ని, రాజ్యాంగ రచయితను అవమానపరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ దళిత, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య పరచడమే ఈ పాదయాత్ర ఉద్దేశ్యం అని అన్నారు. అధికారం ఒకే చోట కేంద్రీకృతం అవ్వకుండా అధికార వికేంద్రీకరణలో భాగంగా స్థానిక సంస్థలను ఏర్పాటు చేసిందని రాజ్యాంగం. కానీ ఆ రాజ్యాంగ స్ఫూర్తికి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ కంటోన్మెంటులో బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా ఐదేళ్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ మెంబర్ తో పరిపాలన సాగిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతోందని ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే శ్రీగణేష్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కంటోన్మెంట్ కోఆర్డినేటర్ వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెనడాలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్: దేవునిపై భక్తి సనాతన ధర్మంపై ఆసక్తి ఉంటే



స్వదేశంలో ఉన్న ప్రదేశంలో ఉన్న పండుగలను సాంప్రదాయపద్ధంగా జరపడం కష్టమేమీ కాదని నిరూపించారు ఆర్మూర్ పట్టణానికి చెందిన యువకులు. గత ఆరు సంవత్సరాలుగా ఉద్యోగరీత్యా కెనడాలో స్థిరపడిన అన్న తమ్ములు భూమా గౌడల్లా అనూష్ గౌడ్,అన్వేష్ గౌడ్లు మనకు ఆదివారం శ్రీరామనవమి పండుగ కాగా కెనడాలో సోమవారం జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పరాయి దేశంలో ఉండడమే కషాయం గా ఉన్న నేటి తరుణంలో భగవంతునిపై గల ప్రేమతో తన చుట్టుపక్కల ఉన్న వారిని ఆహ్వానించి అందరి సమక్షంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. స్వదేశంలో జరిపిన విధంగానే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని పురోహితుని ఆహ్వానించి, వేద మంత్రాల ఉచ్చరణలో ఘనంగా జరిపారు. వేద పండితుల మంత్రోచ్చారణలో ఆగమన శాస్త్ర ప్రకారం శ్రీ సీతారాములకు వివాహాన్ని జరపడం తమ అదృష్టమని వారు వెల్లడించారు. తాము నివసించే ప్రాంతంలోని తెలుగు వారందరినీ ఒకచోటికి చేర్చి శ్రీ సీతారాముల కళ్యాణం జరపడం తాము స్వదేశంలో తమ వారి మధ్య లోఉన్న అనుభూతి కలిగినట్లు కళ్యాణం లో పాల్గొన్న మిగతా భారతీయులు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి రాణా మిత్ర బృందం ఆర్థిక సహాయం

నర్సంపేట ఏప్రిల్ 7 (సాక్ష్యం న్యూస్ ) : నర్సంపేట మండలం ఆకులతండా కు చెందిన బొయిని రాకేష్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. కాగా రాణా ప్రతాప్ రెడ్డి మరియు మిత్ర



బృందంతో కలిసి దశ దిన కార్యక్రమానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి కుటుంబానికి రూ 30,000 ఆర్థిక సహాయాన్ని అందించి మనో ధైరాన్ని కల్పించారు. ఈకార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి , జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ , జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ , గంగిడి మహేందర్ రెడ్డి , రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ , నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , మండల నాయకులు తాళ్లపెల్లి రాము , జిల్లా యువ మోర్చ నాయకులు అచ్చ దయాకర్ , కొంకిస విగ్నేష్ గౌడ్ , జూలూరు మనీష్ గౌడ్ , పల్లంకొండ శ్రీను , జిల్లా ఎస్టీ మోర్చ నాయకులు బానోత్ రమేష్ , సోషల్ మీడియా ఇంచార్జిలు కీసరీ సాంబరాజు సామల ప్రవీణ్ , ఖానాపురం మండల నాయకులు కొయ్యేడి శ్యామ్ ఖలీల్ , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి

ఖానాపురం ఏప్రిల్ 7 ( సాక్ష్యం న్యూస్ ) : ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి అన్నారు. ప్రపంచ ఆరోగ్య




దినోత్సవం (ఏప్రిల్ 7) దినోత్సవం సందర్భంగా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ అనంతరం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ పై ప్రజలలో అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు. ఆరోగ్యానికి మించి ఏదిలేదని ఆరోగ్యంగా ఉంటే జీవితంలో ఏదైన సాధించవచ్చునన్నారు. తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి మాతా శిశు మరణలను తగ్గించడం, మహిళల దీర్ఘకాలిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మనదేశంలో ఈ కార్యక్రమాలు ఆయుష్మాన్ భారత్ జాతి ఆరోగ్యం మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా తల్లి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి డిజిటల్ ఆరోగ్య ప్రాధాన్యతను ఇప్పటికే విస్తరించాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత నార్మల్ డెలివరీసు చేయడం , నవజాత శిశువులకు అందించాల్సిన సేవలు అందించడం ప్రసవం తర్వాత కూడా తల్లికి సేవలు అందించడం జరుగుతుందన్నారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని ని తెలిపారు.వేసవిలో ఎండలు తీవ్రంగా ఉంటున్నందున మండల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి , దేవిక ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి ఎన్ సీడీ నర్సింగ్ ఆఫీసర్ సబిత ఏఎన్ ఎంలు కనక లక్ష్మి , పరోషిని మేరీ, భార్గవి, రమ్య హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రాంప్రసాద్ రెడ్డి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం

కోదాడ,ఏప్రిల్7 : ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆర్పివేయకుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు.ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉ ఒడడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆరుబయట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, బాలాజీ మద్యం మత్తులో ఉండటంతో శరీరానికి మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతిచెందారు. బాలాజీ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.

## రాజ్యాంగాన్ని రక్షించేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మద్దూరు మండల పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం గారి ఆధ్వర్యంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విస్తరింపజేసి ప్రజలను చైతన్యవంతం చేయడానికి మద్దూర్ మండల్ ముఖ్య అతిథి కోఆర్డినేటర్ అలేటి సిద్ధ రాములు చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి మాజీ మండలాధ్యక్షులు బోయిని శ్రీనివాస్ జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి రాగుల శ్రీనివాస్ రెడ్డి మద్దూరు మండల




యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్య మహేష్ మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు ముత్యాల మనోహర్ మండల కమిటీ సభ్యులు దొంతి రాజిరెడ్డి తోడెంగుల భాస్కర్ మరియు మాజీ సర్పంచులు మాజీ బొమ్మగొని శివయ్య గౌడ్ రామడుగు బాలరాజు కూరెళ్ళ బాలయ్య ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య చౌకత్ బాయ్ శ్రీనివాస్ శేఖర్ రెడ్డి కనకయ్య ప్రకాశం గణేష్ మండల ముఖ్య నాయకులు గుండెగొని మల్లేశం కనకచంద్రం శ్రీశైలం పద్మా రెడ్డి సురేష్ పుల్లూరు రాజు వేణు హనుమారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గాంధీ సిద్ధాంతాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాలను తుంగలో తొక్కి మతం రంగు పులుముతూ పై సిద్ధాంతాలను రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్న సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించి భారతదేశాన్ని అన్ని మతాలకు అన్ని కులాలకు సమానత్వం ఉండాలని స్వేచ్ఛ స్వబ్రత్వం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి

### రాజ్యసభ సభ్యుడు డాక్టర్.కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఏప్రిల్ 7, సాక్ష్యం న్యూస్ :
బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డాక్టర్.కె.లక్ష్మణ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం హైదరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ కెనరా బ్యాంక్ సర్కిల్ వద్ద బూత్ నెంబర్ 36లో జెండావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్.కె.లక్ష్మణ్ హాజరై గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌తో కలిసి బీజేపీ పార్టీ జెండాను లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. భవిష్యత్‌లో తెలంగాణలో బిజెపి ప్రాబల్యం పెరగనుందన్నారు. ప్రధాన మంత్రి మోడి చేపడుతున్న సంక్షేమాన్ని చూసి ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భారత్ గౌడ్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, బూత్ అధ్యక్షులు బాలస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు కాంత్, రాజు, పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, ఆకుల సురేందర్, మహమూద్, లక్ష్మణ్ యాదవ్, నర్సింహ, దొనేటి సత్యం, ఆనంద్ రావు, లక్ష్మి నారాయణ, అరుణ్ కుమార్, నీరజ్,ప్రశాంత్, రాజ్‌కుమార్, సంధ్యా రాణి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన దంతాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 7 దంతాలపల్లి ప్రతినిధి
దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల





వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని దానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తోడ్పడాలని ప్రత్యేకంగా ఎండాకాలంలో పదవ తరగతి విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు.ఒకప్పుడు తల్లి,దండ్రులు ఆడపిల్లలకు చదువు అక్కరలేదని అనుకునేవారు, కానీ ఇప్పుడు వారినే ఉన్నత స్థాయిలో చూడాలని అనుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు చదువుపైనే ధ్యాస ఉంచాలిగాని వేరే ఇతర వాటిపై ధ్యాస పెట్టరాదని అన్నారు ముఖ్యంగా మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు.అదేవిధంగా త్రిబుల్ ఐటీ బాసర కు ఎంపికైన జస్వంత్ వారి తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తొర్రూర్ దంతాలపల్లి మండల అధ్యక్షుడు భట్టు నాయక్ ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో కె. చంద్రరాజేశ్వరరావు, ఎంపీడీవో, స్థానిక ఎస్సై పిల్లల రాజు, జిల్లా నాయకులు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ గృహాలు అందిచడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం ఏప్రిల్ 7 ( సాక్ష్యం న్యూస్ ) : అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు



అందిచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఖానాపురం మండలం రాగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేసి ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విడతల వారిగా అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం కొనసాగుతుందన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు అందిచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కళ నెరవేరిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం చూస్తున్నామన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యాయన్నారు. గృహ నిర్మాణాలు త్వరిగతిన ప్రారంభించుకుంటే బిల్లు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎస్సీ , ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు , ఎమ్మెల్యే చేతులమీదుగా వేద మంత్రోచ్ఛరణలతో శివప్రసాద్ శాస్త్రి పూజ కార్యక్రమాలు చేయించారు.దుగ్గొండి సిఐ సాయిరమణ ,ఖానాపురం ఎస్ ఐ రఘుపతి అద్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్ , వైస్ ఛైర్మన్ శాఖమూరిహరిబాబు , నర్సంపేట ఆర్డీవో ఉమారాణి , హౌసింగ్ డిఈ విష్ణువర్ధన్ రెడ్డి , నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ రెడ్డి , మండవ ప్రసాద్ , వేములపల్లి వెంకటప్రసాద్ , ఖానాపురం మండల యువజన సంఘం అధ్యక్షుడు ఎలగందుల రాజు , కాంగ్రెస్ రాగంపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్ , కాంగ్రెస్ నాయకులు పెండెం రామానంద్ ,పార్వతమ్మ , మంద పార్వతి ,వల్లే శ్రీనివాస్ ,బొమ్మగాని నవీన్ గౌడ్ ,వివిధ గ్రామాల నాయకులు ఖానాపురం తహశీల్దార్ ,ఎంపిడివో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పాదయాత్ర కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

**మూడు రోజులలో దీక్షా శిబిరం వద్ద స్పష్టమైన ప్రకటన చేస్తామని ధర్నా వద్దకు వచ్చి ప్రకటించిన అధికారులు**

**ఈ నెల 11 వరకు స్పష్టమైన ప్రకటన చేయకుంటే నేషనల్ హైవే ను వందలాది మంది ప్రజలతో దిగ్బంధిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు**

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ: జిల్లా కేంద్రంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్ పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ సిపిఎం దీక్షల శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వందలాది మంది సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాదయాత్ర నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా కళాకారులు డప్పు చప్పులు కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు పాదయాత్రను సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా సిపిఎం శ్రేణులు ఎర్రజెండాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని ఎరుపెక్కించారు ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత ఎన్ హెచ్ అధికారులతో ధర్నా వద్ద మాట్లాడించారు ఎన్ హెచ్ అధికారులు మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉండడంతో సిపిఎం శ్రేణులు తీవ్రంగా మండిపడ్డారు దీంతో జిల్లా కలెక్టరేట్ చాంబర్ లో ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఇతర ఉన్నతాధికారులతో సిపిఎం ప్రతినిధి బృందం చర్చలు జరిపింది దీంతో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించుకొని మూడు రోజులలో సిపిఎం చేపట్టిన దీక్షా శిబిరం వద్దకు వచ్చి ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు ఈ విషయాన్ని ధర్నా శిబిరం వద్ద ఎన్ హెచ్ ఏఈ వెంకటేష్ ప్రజల సమక్షంలో మాట్లాడి తెలియజేశారు
కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం ఫలితంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద 72 రోజుల నుండి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రమంలో సంబంధిత ప్రభుత్వ ఉన్నత అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే ఎంపీలకు తెలియజేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు నేషనల్ హైవే అథారిటీ డిఈ బాధ్యతారాహిత్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా మాట్లాడడం మానుకోవాలన్నారు ప్రమాద స్థలం అని గుర్తించినప్పుడు ఆలోచించుతామని మాట్లాడడం సమంజసం కాదన్నారు ప్రజలు చనిపోతేనే ప్రమాద స్థలమని గుర్తిస్తారా అని నిలదీశారు నిత్యం రద్దీగా వివిధ







గ్రామాలకు లింకు రోడ్డుగా ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని సుమారు పదివేల మంది ప్రజలకు అండర్ పాస్ బ్రిడ్జి ఉపయోగపడుతుందన్నారు అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడేలా తగిన ప్రణాళిక రూపొందించాలి జాతీయ రహదారులు నిర్మాణం చేస్తున్నప్పుడు స్థానిక ప్రజలకు ఆటంకం లేకుండా రోడ్లు నిర్మాణం చేసేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని సంబంధిత అధికారులు వాస్తవాలను గ్రహించాలని అన్నారు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగేంతవరకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అంతవరకు సిపిఎం పార్టీ ప్రజా ఆందోళనలు కొనసాగుతాయని పేర్కొన్నారు ఈనెల 11 వరకు దీక్షా శిబిరం వద్దకు వచ్చి జిల్లా ఉన్నత అధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోతే జాతీయ రహదారిని వందలాది మందితో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ బోడ నరేందర్ భూక్య చందు నాయక్ చిట్యాల సోమన్న ఎండి అజారుద్దీన్ బిట్ల గణేష్ సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్నే వెంకటమల్లయ్య పల్లెర్ల లలిత మంగ బీరయ్య బొట్ల శ్రావణ్ బూడిది ప్రశాంత్ పాము కుంట్ల చందు ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్, పంతం సాయిప్రసాద్ ఎర్ర రజిత జయ ఎండి గౌసియా నాజియా మల్లేష్ అంజయ్య యాకయ్య శివ అంజమ్మ పద్మ వసంత నీలిమ మమత సుగుణ హరీష్ సంపత్ ఎల్లయ్య సైదులు విజేందర్ మధు సిద్ధమ్మ పారిజాత రేణుక మానస స్వప్న లావణ్య మతం సాయిప్రసాద్ మల్లేష్ రాజు ఉపేందర్ సుధాకర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**వేసవికాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో త్రాగునీరు సరఫరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**"రాజీవ్ యువ వికాస పథకం" దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ నమోదు వివరాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్07 సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కురవి మండలం, రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిందని ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసారు. గూడూరు మండలం, ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు మండలంలో అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు. తొర్రూరు మండలం కాకతీయ కాలనీకి చెందిన దాసరోజు వినోద తాను నిరుపేద కుటుంబానికి చెందిన వారిని అని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేశారు. జిల్లాలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకం లో ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టు పిల్లలకు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో విద్య కల్పించాలని దరఖాస్తు చేశారు. ఈ సోమవారం రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు (37), డి ఆర్ డి ఏ (5), వ్యవసాయం, (3) బీసీ వెల్ఫేర్ (2), పంచాయతీరాజ్ (4), ఇలా వివిధ విభాగాలకు చెంది చెందిన



మొత్తం (75) దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీ రామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి,ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్ లు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో పేదోడి ఓట్లే కాదు పేదోడి నోట్లోకి సన్నబువ్వ చూడాలి

### ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 07 దంతాలపల్లి ప్రతినిధి
దొడ్డు బువ్వ అనంగనే సగం ఆకలి చచ్చిపోతుంది తినాలని లేకున్నా కాసిన్ని మెతుకులు నోట్లో కుక్కుకోవాలి సగం కడుపుతోనే కాలం వెళ్లదీయాలి ఇదీ పేదోడి దుస్థితి ఈ దుస్థితికి చరమగీతం పలకాలని ఇందిరమ్మ



రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక పేదోడికి సన్న బియ్యం పంపిణీ పథకంతో సామాజిక విప్లవానికి నాంది పలికింది.ఈ క్రమములోనే సోమవారము ప్రభుత్వ వీప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా:రామచంద్ర నాయక్ స్థానిక మండల కేంద్రములోని బేడ బుడగ జంగాల కాలనీలోని సమ్మక్క కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వడ్డించిన అన్నంను సహపంక్తి భోజనం చేసి జనంలో మనం అనేలా పేదవాడి మన్ననలు పొందారు.ఈ కార్యక్రమములో మండల పార్టీ నాయకుడు బట్టు నాయక్, స్థానిక ఎస్సై పిల్లల రాజు, పొన్నోటి బాలాజీ, సంపేట సురేష్ గౌడ్, నెమ్మది యాకన్న, కొమ్మినేని సతీష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుతారి మేస్త్రిని పొట్టను పెట్టుకున్న ఎస్సారెస్పీ కెనాల్

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 07 దంతాలపల్లి ప్రతినిధి

పొట్టకూటి కోసమని పొరుగు రాష్ట్రం నుండి వచ్చిన వలస కూలి దంతాలపల్లిలోని ఎస్సారెస్పీ కెనాలి కాలువలో ప్రాణాలు పోగొట్టుకున్న



సంఘటన గ్రామవాసుల్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. స్థానిక ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా నర్సిపురం గ్రామమునకు చెందిన ఏడుకొండలు తండ్రి చెంచు కిష్టయ్య వయసు 25 సం,లు కులము వడ్డెర,ఇతని వృత్తి సుతారి మేస్త్రి ఇతను సుమారు నెలరోజుల నుండి దంతాలపల్లి కి చెందిన శ్రీనివాసరాజ్ అనే మరొక పెద్ద మేస్త్రి వద్ద పనిచేస్తూఉన్నాడని ప్రస్తుతం దంతాలపల్లిలోనే ఇతను మరో ఇద్దరు సుతారి మేస్త్రీలతో కలిసి నివాసముంటున్నాడని తెలిసింది. 6వ తారీకు ఆదివారం సెలవుదినము కావడంతో మధ్యాహ్నం భోజనఅనంతరం నాలుగు గంటల సమయంలో దంతాలపల్లి గ్రామ శివారులోని సూర్యపేట రోడ్డుకు ఉన్నటువంటి ఎస్సారెస్పీ కెనాల్ కాలువ వద్ద ఈత కోసమని వెళ్లి ఈత కొట్టే క్రమములో నీట మునిగినాడని అతని కోసం ఆదివారము ఎంత వెతికిన దొరకలేదని,సోమవారము మృతుడు నీట మునిగిన సుమారు ఒక కిలోమీటర్ దూరంలో బాడీనీట తెలియాడుతుండగా సమీప రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుని బంధువులకు సమాచారం అందించామని అన్నారు. మృతుని బంధువులు నెల్లూరు జిల్లా నుండి రావాలి కాబట్టి వారు వచ్చిన అనంతరం ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసీ పోస్టుమార్టం చేయడం జరుగుతుందని ప్రస్తుతం డెడ్ బాడీని మహబూబాబాద్ మార్చురీకి తరలించడం జరిగిందని అదేవిధంగా మృతికి గల కారణాలు మరేమైనా ఉన్నాయా అనే కోణములో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## తారా కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో భాగ్య క్లబ్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఆరోగ్యమే మహాభాగ్యము అనే నానుడికి అనుగుణంగా



ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని తెలిపినారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యము పైన దృష్టిని ఉంచి అంటువ్యాధులు దరిచేయకుండా పర్యావరణ పరిస్థితులను సక్రమంగా ఉండేటట్లుగా చూసుకోవాలని, స్వచ్ఛమైన నీరు స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రధాన ఆధారాలని అదేవిధంగా వృక్ష సంపదను పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తే ఆరోగ్యవంతమైన జీవితము సాధ్యమవుతుందని తెలిపినారు ఆరోగ్యవంతమైన జీవనములో యోగ మెడిటేషన్ వంటివి కూడా ప్రధానమైన పాత్ర వహిస్తాయని భాగ్య క్లబ్ కన్వీనర్ డాక్టర్ అశ్విని తెలిపినారు అనంతరం తమందరము ఆరోగ్యవంతమైన జీవనానికి పూజ చేస్తామని విద్యార్థులు అధ్యాపకులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## "అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము" నకు ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్.7, సాక్ష్యం న్యూస్

2025-26 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్య సించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న "అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము" ద్వారా షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు రూపాయలు




20 లక్షలు స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యు.యస్.ఎ, యు.కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి ఆధికారి మహబూబాబాద్ ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన అభ్యర్థుల అర్హతలు:- (1) తెలంగాణకు చెందిన ఎస్సీ కులమునకు చెందినవారై ఉండాలి. (2). సంవత్సరము ఆదాయము 5.00 లక్షలకు మించకుండ ఉండాలి. (3). పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ప్రథమ శ్రేణిలో మార్కులు వచ్చి ఉండాలి.(4). TOEFL/IELTS/GRE/GMAT నందు అర్హత కలిగి ఉండాలి. (5). పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలి. (6). విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలి. (7). ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు. కావున జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్లో www.telanganaepass.cgg.gov.in లో తేది: 19-05-2025 వ వరకు ధరఖాస్తు చేసుకోగలరని అన్నారు.

# ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘం నేతల చర్చలు విఫలం

### ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం
### మే 7వ తేదీన సమ్మెకు పిలుపు.. తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ

హైదరాబాద్, ఏప్రిల్ 7, సాక్ష్యం న్యూస్ : ఆర్టీసీకి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని హామీలు నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ హెచ్చరించింది. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయంలో తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు శాఖ అధికారులతో జరిపిన చర్చలు విఫలం అయ్యాయి. దీంతో మే 7న సమ్మెకు పిలుపునిస్తూ కార్మిక శాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వెంకన్న మాట్లాడుతూ... సమ్మె నోటీసులో 21 అంశాలు ప్రస్తావించామని ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం యాజమాన్యాలను ఎన్నో విధాలుగా ఒత్తిడి చేసిన వారి నుంచి స్పందన రాకపోవడంతో సమ్మె అనివార్యమైందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన నేటి వరకు ఆ సమస్య ఓ కొలిక్కి రాలేదన్నారు. ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన నేటి వరకు సమస్యను పరిష్కరించలేకపోయారని విమర్శించారు. యూనియన్లను పునరుద్ధరించడం వలన ప్రభుత్వానికి గాని... యాజమాన్యానికి గాని ఆర్థికపరమైన ఇబ్బందులు ఏమీ లేవన్నారు. ట్రేడ్ యూనియన్లు లేకపోవడంతో కార్మికులు యాజమాన్యం వత్తిళ్లకు వధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 వేతన సవరణ జరిగిన నేటికీ ఏరియార్స్ రాకపోవడం విచారకరమన్నారు. ఆర్టీసీ లాభాల బాట అంటూ ఇప్పటివరకు పిఆర్సి ఊసేలేదని... రిటైర్డ్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించలేదని వాపోయారు. పిఆర్సి లేదు జీతాలు లేవనీ ఆవేదన చెందారు. జేఏసీకో చైర్మన్ హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ... 2021 వేతన సవరణ కాల పరిమితిని అయిపోయినందున వెంటనే వేతన సవరణ జరిపి కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఉద్యోగుల



పనిగంటలు 12 నుంచి 16 గంటల వరకు చేస్తున్నారని దానిని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఎలక్ట్రికల్ బస్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీకి సరఫరా చేసి ఎలక్ట్రికల్ బస్సులను మ్యానుఫ్యాక్చరింగ్ నుండి హైర్ బేసిస్‌లో తీసుకోవడం వలన సంస్థ ఉనికి ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. రిక్రూట్‌మెంట్ లేకపోవడం వలన ఉద్యోగులపై పని భారం పడుతుందని రిటైర్డ్ అయిన ఉద్యోగుల పని భారాన్ని కూడా సర్వీసులో ఉన్న ఉద్యోగులకు బోయలేక అవస్థలు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిసి ఎండి సజ్జనార్ కు, లేబర్ కమిషనర్ అధికారినికి రెండు మార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా స్పందించడం లేదన్నారు. ఎలక్షన్ కోడ్ అంటూ మాటను దాటవేసిన లేబర్ జాయింట్ కమిషనర్ అధికారిని ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా చాప కింది నీరులా కొనసాగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిక ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీన ఉధృతంగా సమ్మె బాట పట్టుకున్నట్టు తెలిపారు. ఈ సమ్మెలో వైస్ చైర్మన్ థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో %-% కన్వీనర్ కె.యాదయ్య, సురేష్, యాదగిరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జై బాపు-జై భీం-జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో జై బాపు-జైభీం-



జై సంవిధాన్ అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించానున్నారు.ఈ మేరకు డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెడ్కర్,గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా గారు అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు.కానీ టిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు. అధికారం వచ్చిందని ఇంట్లో ఎవరు ఉండకుండా ప్రజల్లో ఉండాలన్నారు.ఎవరో చిల్లర గాళ్ళు చేయని తప్పులను తప్పులుగా చూపిస్తూ వారి పింక్ మీడియా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు దానిని మన నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని నిజమేంటో




తెలుపలన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జగదీష్ నాయక్,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్,నాయకులు అంగోత్ వెంకన్న నాయక్,అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రంలో మజ్జిగతో పాటు త్రాగు నీరు సరఫరా

### మాజీ హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్
### ప్రారంభించిన డిఎస్‌పి పార్థసారథి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ, మున్సిపాలిటీలో మండుతున్న ఎండలకు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు బురహాన్ పురం మాజీ హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్, పద్మావతి దంపతుల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన డీఎస్పీ కొండం పార్థసారథి తెలిపారు. సోమవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మచ్చ సోమయ్య మెడికల్ దుకాణం ఎదుట చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు అనేక అవసరాల కు పట్టణ కేంద్రానికి వస్తుంటారు. వారి దాహార్తిని తీర్చేందుకు వాటర్ తో పాటు పాటు మజ్జిగ ను పంపిణీ చేస్తారన్నారు. ఈ వేసవి కాలం మొత్తం సుమారు రూ 10 లక్షలు అవుతుందన్నారు. ఈ రూ 10 లక్షలు మచ్చ పద్మావతి, శ్రీనివాస్ లే పెట్టుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తల్లాడ వెంకట రామారావు, మచ్చ వెంకటరామ నరసయ్య, ఉప్పల వెంకటేశ్వర్లు, సోమా కిరణ్ కుమార్, పువ్వాడ హరి ప్రసాద్, తల్లాడ సురేష్, బుద్ధా శ్రీనివాస్, కందిబండ ప్రసాద్, ఉప్పల వెంకన్న, తల్లాడ లోహిత్, గంధసిరి నాగేశ్వరరావు,ఆర్యవైశ్య సోదరులు





కృష్ణ, వంగవీటి భద్రయ్య, దారం పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి మందిరం హనుమాన్ నగర్ శ్రీరామనవవి సీతారాములు కళ్యాణం ఉత్సవాలు ఘనంగా వేడుకలు

సాక్ష్యం న్యూస్, సదాశివపేట:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో హనుమాన్ నగర్ రామాలయంలో జగదభిరాముడి కళ్యాణం రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా రామాలయంలో లగ్నంలో



జగదేకవీరుడు శ్రీరాముడు జగన్మాత సీతాదేవికి కళ్యాణ మహోత్సవాన్ని మంత్రో చరణల మధ్య వైభవంగా జరిపారు. భక్తజన సందోహం మధ్య సీతాదేవినీ శ్రీరామచంద్రు డు మంగళ సూత్రాలు ధరించి పరిణయం కళ్యాణం లో తలంబ్రాలు పోసి భక్తులు పులకించిపోయారు. అదేవిధంగా హనుమాన్ మందిరం లో శ్రీరామ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు ఆలయకమిటీ అర్చకులు శివకోటి స్వామిభక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు.

## మహేశ్వరం హత్య కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్7 : యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్‌గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్‌రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు



అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్ట తెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్‌కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్‌రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.

## ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్

హైదరాబాద్, ఏప్రిల్7: ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్థిరమైన బుద్ధి



మన జీవిత ప్రయాణంలో మనం ఎన్నో విషయాలను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు.మన జీవిత ప్రయాణంలో మనం ఎన్నో విషయాలను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి.అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గురై దానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.ల

# అంతా సమానమే



సమాజంలో కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయి. సాధారణ ప్రజలు వాటిని సాధ్యమైనంతవరకూ ఆచరిస్తారు. వయస్సులో పెద్దవారు వస్తే చిన్నవారు లేచి నిలబడతారు. పండితులు వస్తే పామరులు లేచి నిలబడి నమస్కరిస్తారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే... ఇతరులు వారికి స్వాగతం పలికి, పూలదండలు వేసి, శాలువాలు కప్పి తమ గౌరవాన్ని చాటుతారు. కానీ జ్ఞానులు ఇలాంటి సాంఘిక ఆచారాలు పాటించడంలో శ్రద్ధసమాజంలో కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయి. సాధారణ ప్రజలు వాటిని సాధ్యమైనంతవరకూ ఆచరిస్తారు. వయస్సులో పెద్దవారు వస్తే చిన్నవారు లేచి నిలబడతారు. పండితులు వస్తే పామరులు లేచి నిలబడి నమస్కరిస్తారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే... ఇతరులు వారికి స్వాగతం పలికి, పూలదండలు వేసి, శాలువాలు కప్పి తమ గౌరవాన్ని చాటుతారు. కానీ జ్ఞానులు ఇలాంటి సాంఘిక ఆచారాలు పాటించడంలో శ్రద్ధ చూపించరు. పెద్దలు, పిన్నలు, ధనికులు, పేదలు, , పండితులు, పామరులు, రాజులు, సామాన్యులు... ఇలా అందరిపట్లా సమభావమే కనబరుస్తారు. వారికి అణకువ ఉండదు, అహంకారం కూడా ఉండదు. సమత్వ గుణం వారిలో తొణికిసలాడుతూ ఉంటుంది. తమలో లేని అణకువను, నమ్రతను కృత్రిమంగా తెచ్చిపెట్టుకొని నటించరు. తమకు ఏది చేయాలని తోస్తే అది చేస్తారు. ''నాకు అణకువ మీద విశ్వాసం లేదు. నేను సమదర్శిత్వాన్ని నమ్ముతాను'' అన్నారు స్వామి వివేకానంద. అలాంటి వ్యక్తి లావోట్జు. చైనా తత్త్వవేత్తలలో కన్ఫ్యూసియస్ ప్రముఖుడు. అతను అన్ని మర్యాదలు, ఆచారాలు, పద్ధతులు తెలిసినవాడు. ప్రజలందరూ లావోట్జు గురించి గొప్పగా చెప్పుకోవడం అతను విన్నాడు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న లావోట్జును వెతుక్కుంటూ వెళ్ళి కలిశాడు. ప్రశాంతంగా కూర్చొని ఉన్న లావోట్జుతో ''నేను కన్ఫ్యూసియస్‌ని. మీతో కొన్ని విషయాలు చర్చించాలని వచ్చాను'' అన్నాడు. తన గొప్పతనం గురించి లావోట్జు విని ఉంటాడనీ, తను ఎవరో చెప్పిన వెంటనే లేచి నిలబడతాడనీ ఊహించాడు. కానీ లావోట్జు లేచి నిలబడలేదు.అప్పుడు కన్ఫ్యూసియస్ ''నేను నీకన్నా వయసులో పెద్దవాణ్ణి. పాండిత్యంలో నిన్ను మించినవాణ్ణి. లేచి నిలబడాలనే మర్యాద కూడా నీకు తెలీదా''? అన్నాడు కోపంగా.లావోట్జు గట్టిగా నవ్వి ''నాకన్నా ఎవరూ పెద్దవారూ లేరు, చిన్నవారూ లేరు. 'నేను', 'పెద్దవాణ్ణి' అనే అహంకారాన్ని పక్కన పెట్టి కూర్చో, మాట్లాడుకొందాం'' అన్నాడు.కన్ఫ్యూసియస్‌కు కనువిప్పు కలిగింది. తనకు ఉన్నది ఉత్త పాండిత్యమేననీ, లావోట్జుకు ఉన్నది అనుభవ జ్ఞానమనీ, ఆ జ్ఞానం ముందు తన మేధస్సు, పాండిత్యం నిర్జీవ పదార్థాలనీ తెలిసివచ్చింది. లావోట్జు తను ఊహించలేనంత ఉన్నతుడని గ్రహించాడు. అతనికి నమస్కరించి, వెనుతిరిగి వెళ్ళిపోయాడు.

# ఫలితాలు ఇచ్చేది అదే!

జీవితంలో మంచి ఫలితాలు పొందడానికి పూర్వ పుణ్యాలే కారణమవుతాయని తన 'నీతి శతకం'లోని ఈ శ్లోకంలో భర్తృహరి వర్ణించాడు. దాన్ని...

**ఫలితాలు ఇచ్చేది అదే!**

**నైవాకృతిః ఫలతి నైవ కులం న శీలం**
**విద్యాపి నైవ న చ యత్న కృతాపి సేవా**
**భాగ్యాని పూర్వతపసా ఖలు సంచితాని**
**కాలే ఫలంతి పురుషస్య యథైవ వృక్షాః..**

జీవితంలో మంచి ఫలితాలు పొందడానికి పూర్వ పుణ్యాలే కారణమవుతాయని తన'నీతి శతకం'లోని ఈ శ్లోకంలో భర్తృహరి వర్ణించాడు. దాన్ని...

రమ్యరూపంబు, విద్యయు, రాజసేవ
కులము శీలంబు జాలవు ఫల మొసంగ
బూర్వపుణ్య సంచిత భాగ్యములు ఫలించు
గాలమున బనసాది వృక్షముల కరణి...

అనే పద్యరూపంలో ఏనుగు లక్ష్మణకవి తెలుగువారికి అందించాడు.

భావం: అందమైన రూపం, ఉన్నతమైన విద్య, గొప్ప కులం, మంచి నడవడిక, అధికారంలో ఉన్నవారి ఆశ్రయం... ఇవేవీ మనిషికి గొప్ప ఫలితాలను ఎల్లప్పుడూ ఇవ్వలేవు. కొన్నిసార్లు వాటివల్ల ప్రయోజనం ఉండదు. పూర్వం చేసిన పుణ్యం వల్ల మాత్రమే కర్మ ఫలం లభిస్తుంది. చెట్లు నాటిన తరువాత... అవి పెరిగి పెద్దవై, పండ్లు కాయడానికి సమయం పడుతుంది. అలాగే తగిన కాలం వచ్చినప్పుడే పూర్వ పుణ్యాల వల్ల ప్రతిఫలం లభిస్తుంది. కాబట్టి ఎప్పుడూ పుణ్యకార్యాలు చేస్తూ ఉండాలి. వాటి వల్ల ఫలితం భవిష్యత్తులో తప్పకుండా ఉంటుంది.

# సమతుల్యత సాధించాలంటే...

భూమికి అక్షం ఉంటుంది. భూమి చలనం దాని మీద ఆధారపడి జరుగుతుంది. అదే విధంగా మానవుడిని సమతుల్య స్థితిలో ఉంచే అక్షం (ఇరుసు)... సూక్ష్మ నాడీ వ్యవస్థలో అంతర్గతంగా ఉన్న సుషుమ్నా నాడి. ఇదే మనకు ఆధారం. ఇది మనలో మధ్యస్థంగా ఉండే నాడి. ఎవరిలో సుషుమ్నా నాడి సరైన రీతిలో ఉండదో... వారి శరీరంలోని వివిధ చక్రాలలో సమస్యలు, ఇబ్బందులు ఏర్పడతాయి.భూమికి అక్షం ఉంటుంది. భూమి చలనం దాని మీద ఆధారపడి జరుగుతుంది. అదే విధంగా మానవుడిని సమతుల్య స్థితిలో ఉంచే అక్షం (ఇరుసు)... సూక్ష్మ నాడీ వ్యవస్థలో అంతర్గతంగా ఉన్న సుషుమ్నా నాడి. ఇదే మనకు ఆధారం. ఇది మనలో మధ్యస్థంగా ఉండే నాడి. ఎవరిలో సుషుమ్నా నాడి సరైన రీతిలో ఉండదో... వారి శరీరంలోని వివిధ చక్రాలలో సమస్యలు, ఇబ్బందులు ఏర్పడతాయి. ఈ ఇరుసు పరిధిని దాటి కుడి పార్శ్వం వైపు మొగ్గినప్పుడు... వ్యక్తి తన అహంకారంతో సమస్యలను సృష్టించుకుంటాడు. ఎడమ ఎడమ పార్శ్వం వైపు మొగ్గు చూపినప్పుడు.. తన వినాశనాన్ని కొని తెచ్చుకుంటాడు. సుషుమ్నా నాడిలో ప్రవహిస్తున్న శక్తి... ముప్పావు వంతు చుట్టుకున్న కాగితంలా ఉంటుంది. దాని లోపలే బ్రహ్మనాడి ఉంటుంది. ఈ బ్రహ్మనాడి మామూలుగా అయితే చాలా సన్నగా.. వెంట్రుక వాసిలో ఉంటుంది. అటువంటి సన్నని బ్రహ్మనాడిలోంచీ ఇంకా సన్నటి పోగులా ఉండే కుండలినీ శక్తి ఊర్ధ్వముఖంగా పయనిస్తుంది. ఈ పోగు బాగా సన్నగా ఉన్నవారు పైకి చూడడానికి గంభీరంగా, ధైర్యంగా తెలివైనవారుగా, మంచివారుగా కనిపిస్తారు. కానీ అంతర్గతంగా ఆధ్యాత్మికమైన లోతు ఉండదు. ఏ వ్యక్తయినా ఆధ్యాత్మికంగా లోతులకు వెళ్ళగలిగినప్పుడు... అతని బ్రహ్మనాడి విశాలం అవుతుంది. దానిలో ప్రయాణించే కుండలినీ పోగులు కూడా వెడల్పుగానే ఉంటాయి. ఆధ్యాత్మికమైన లోతు ఉన్నవారికి వైఖరి చాలా సుందరంగా, మనోహరంగా ఉంటుంది. వారు అందరికీ ఆనందాన్ని పంచుతారు.కాబట్టి మన సుషుమ్నా నాడిని దృఢంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈ స్థితిని సాధించడానికి భక్తి శ్రద్ధలే అనువైన మార్గం. ముందు మీ జీవితం మీద మీకు శ్రద్ధ ఉండాలి. ''ఈ జీవితంతో నేను ఏం చేస్తున్నాను? నేను జీవితాన్ని ఎలా వృథా చేస్తున్నాను? ఎందుకు వృథా చేస్తున్నాను? నా జీవితానికి పరమార్థం ఉండాలి కదా! ఆ పరమార్థాన్ని నేను నెరవేరుస్తున్నానా?'' అనే ప్రశ్నలు మీరు వేసుకోవాలి. అప్పుడు మీ అహంకారంతో పోరాటం చేయడం చాలా సులువని మీరు అర్థమవుతుంది. ఎప్పుడయితే చిత్తం అంతర్గతంగా ప్రయాణం ప్రారంభిస్తుందో... అప్పుడు బ్రహ్మనాడి విస్తరించడం మొదలవుతుంది. ఆ తరువాత ఎలాంటి పరిస్థితులలోనైనా, ఎటువంటి స్థితిలోనైనా, ఎటువంటి జీవన విధానంలోనైనా మీరు సౌకర్యంగా ఉండేలా చేస్తుంది. కుండలినీ జాగృతి ద్వారా ఆత్మ సాక్షాత్కారం పొంది సహజయోగ సాధన చేస్తున్నవారు ఈ స్థితిని సాధించగలరనీ, నిరంతర ధ్యాన సాధన ద్వారా ఈ స్థితిని




సుస్థిరపరుచుకోగలరని శ్రీమాతాజీ నిర్మలాదేవి పలు సందర్భాలలో స్పష్టం చేశారు.

# మనసు ఏం చేస్తోందో గమనిస్తున్నారా?



మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం.విద్యను, సమాచారాన్ని పొందడానికి మనకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. పాఠశాలకు, కళాశాలకు, విశ్వవిద్యాలయానికి వెళ్ళడం ద్వారా, గురువుల ద్వారా విద్యను సంపాదించగలం. వార్తా పత్రికల ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకోగలం. పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందగలం. ఇలా మనకు ఎన్నో మార్గాలు కనిపిస్తాయి. కానీ జ్ఞానం పొందాలంటే ఇలాంటి మార్గాల ద్వారా సాధ్యం కాదు. మన మనసులో ప్రస్తుతం ఏం జరుగుతోందో తెలుసుకోవడమే జ్ఞానం. కానీ మనసు గురించి అవగాహన చేసుకోవడానికి ఇతర మార్గాలేవీ దోహదపడవు.ప్రతి క్షణం మీ మనసు ఏం చేస్తోందో, అక్కడ ఏం జరుగుతోందో మీరు గమనించారా? తరువాత జరగబోయేది ఏమిటో అది ఆలోచిస్తూ ఉంటుంది. అది గతానికి, భవిష్యత్తుకు మధ్య ఊగిలాడుతూ ఉంటుంది. గతంలో జరిగిన దాని గురించి విచారంగా, లేదా కోపంగా ఉంటుంది. లేదా భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంది. మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం. ఈ ధోరణిని మార్చుకోవడమే మీకు మీరు చేసుకోగలిగే పెద్ద సహాయం. ఈ ధోరణి గురించి అర్థం చేసుకోవడం వల్ల మీ జీవితం మరింత సహజంగా, మరింత సరళంగా మారుతుంది. అంతర్గతమైన వికాసం కలుగుతుంది. నిజానికి మనం పుట్టినప్పుడు ఎంతో అమాయకంగా ఉంటాం. పరిణతి చెందుతున్నకొద్దీ, తెలివైనవారిగా మారుతున్న కొద్దీ ఆ అమాయకత్వాన్ని కోల్పోతాం. చివరకు కఠినంగా మారుతాం. దానివల్ల జీవితంలో ఆనందం కోల్పోతాం. ఆ కాఠిన్యాన్ని విడిచిపెట్టండి. అందరిపట్ల, అన్నిటిపట్ల దయగా, ప్రేమగా ఉండండి. అప్పుడు జీవితం మరింత ఆనందదాయకంగా, మరింత సంతృప్తికరంగా, ఆసక్తికరంగా మారుతుంది. ఇదంతా మీ మనసును అవగాహన చేసుకున్నప్పుడు, జరుగుతుంది. అందుకోసం మనసు ఏం చేస్తోందో గమనించాలి. ప్రతికూలమైన విషయాల గురించి ఆలోచించడం మానేయాలి. సానుకూలమైన దృక్పథంతో జీవితాన్ని కొనసాగించాలి. అప్పుడు అంతా ఆనందమే!

# సకల విద్యాప్రదాయిని



సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠాం, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. ''విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్టను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది.సర్వశక్తిమయి అయిన జగదంబను వాక్కు, బుద్ధి, జ్ఞానాల స్వరూపిణిగా భావన చేస్తే... ఆ రూపమే సరస్వతీదేవి. ఆమెను ఆరాధించే గొప్ప పర్వదినం మాఘ శుద్ధ పంచమి. దీనినే 'శ్రీ పంచమి' అని కూడా అంటారు. సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠాం, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. ''విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్టను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది. శిష్యులను జ్ఞానవంతులుగా చేసే శక్తిని సమకూరుస్తుంది'' అని భావం.

ప్రాణశక్తి, జ్ఞాన శక్తి...

ప్రతిభ, మేధ, శ్రద్ధ, స్ఫురణ, సాహిత్య సంగీతాది కళా నైపుణ్యాలు సరస్వతీ గుణాలు. పూర్వం గురువులు 'సరస్వతీ నమస్తుభ్యం' అంటూ ప్రార్థన చేయించిన తరువాత విద్యార్థులకు బోధన ప్రారంభించేవారు. అక్షరాభ్యాసానికి ముందు సరస్వతిని పూజించి, పలక మీద బలపంతో శివ పంచాక్షరిని రాయించే ఆనవాయితీ ఉంది. బ్రహ్మదేవుడు సరస్వతిని ఆరాధించి, జ్ఞానాన్ని పొంది... సృష్టిని ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. వాణి, భారతి, వీణాపాణి, విద్యావాచస్పతి, వాగ్దేవి, బుద్ధిధాత్రి, ప్రజ్ఞ... ఇలా ఆమెకు సహస్రాధికంగా పేర్లు ఉన్నాయి. లౌకికమైన విద్యలకు, పారమార్థికమైన బ్రహ్మవిద్యకు అధినేత్రి సరస్వతి. భ్రమ, బుద్ధిమాంద్యం, మతిమరపు, వాక్కులో లోపాలు తదితరాలను సమూలంగా నశింపజేస్తుంది కాబట్టి 'నిశ్శేష జాడ్యాపహా' అని సరస్వతీదేవిని వర్ణించారు. వేదాల్లో సరస్వతీ సూక్తాలు ఉన్నాయి. ప్రాణ శక్తిగా, జ్ఞానశక్తిగా పూర్వులు సరస్వతిని ఆరాధించారు. 'యా బ్రహ్మాచ్యుత శంకరః ప్రభృతిభిః దేవై సదా పూజితా..' సరస్వతీ దేవిని సర్వ దేవతలూ పూజిస్తారు.

నాటి వ్యాసపురి... నేటి బాసర

పురాణ గ్రంథాల ప్రకారం... వాల్మీకి మహర్షి... సరస్వతిని ఉపాసించి రామాయణ మహా కావ్య రచన చేశాడు. ఆ బాటలోనే వ్యాస మునీంద్రుడు కూడా నడచి వేదవిభజన చేశాడు. పురాణాలను ఆవిష్కరించి, మహా భారత, భాగవత, బ్రహ్మసూత్రాది రచనలు చేసి... భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ఆచార్యుడు అయ్యాడు. సరస్వతీ దేవిని సాక్షాత్కరించుకున్న వ్యాసుడు ఆ తల్లి ఆజ్ఞపై పరమ పావన గోదావరీ తీరంలోని వాసర క్షేత్రంలో ఆమెను సైకత మూర్తిగా ప్రతిష్ఠించాడు. ఆ రోజు మాఘ శుద్ధ పంచమి అనీ 'దేవీ భాగవతం' తదితర గ్రంథాలు పేర్కొంటున్నాయి వ్యాసపురిగా ప్రసిద్ధి చెందిన ఆ క్షేత్రం అనంతర కాలంలో 'బాసర'గా ప్రాచుర్యం పొందింది. సరస్వతీ కృపతోనే అపారమైన తత్త్వ విజ్ఞానాన్ని పొందానని చెప్పిన ఆది శంకరులు శృంగేరిలో శారదామాతను ప్రతిష్ఠించి, ఆరాధించారు. యాజ్ఞవల్క్యుడు గురు శాపం కారణంగా అభ్యసించిన విద్యలన్నిటినీ కోల్పోయాడు. సూర్యుడి సూచనల మేరకు సరస్వతిని ఉపాసించి ఆమె కరుణను పొందాడు. మళ్ళీ విద్వాంసుడయ్యాడు.మాఘ శుద్ధ పంచమి రోజున జన్మించిన సరస్వతీ దేవి తెలుపు వర్ణంలో వెలుగులీనుతూ ఉంటుంది. ఆమెకు ఇష్టమైన రంగు తెలుపు. తెల్లని పద్మం ఆమె పీఠం. హంస ఆమె వాహనం. తెల్లని పుష్పాలు ఆమెకు ఇష్టం. తెల్ల రంగు వస్త్రాలతో ఆమెను అలంకరించి, పూజించి, తెల్లని పాయసాన్ని నివేదిస్తే అనుగ్రహిస్తుందని పెద్దలు చెప్పారు. పుస్తక ధారిణి అయిన సరస్వతిని పుస్తక రూపంలోనూ పూజించవచ్చు. గాయత్రిగా, సావిత్రిగా, పరాశక్తిగా శ్రుతులు పేర్కొన్న సరస్వతిని శ్రీపంచమినాడు భక్తితో అర్చిస్తే సర్వ శుభాలు చేకూరుతానేది పెద్దల మాట.

# ఆఖరి బంతి వరకు ఉత్కంఠ

## 12 పరుగుల తేడాతో ఆర్‌సీబీ విజయం .. విరాట్ కోహ్లి, రజత్ పటీదార్ ఊచకోత.!

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మరో అద్భుత విజయాన్నందుకుంది. ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా సోమవారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. కీలక సమయంలో భువనేశ్వర్ కుమార్, జోష్ హజెల్ వుడ్, కృనాల్ పాండ్యా(4/45) అద్భుత బౌలింగ్‌తో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ గెలుపుతో వాంఖడేలో ఆర్‌సీబీ 10 ఏళ్ల తర్వాత విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 221 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లి(42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 67), రజత్ పటీదార్(32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. దేవదత్ పడిక్కల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 37), జితేశ్ శర్మ(18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 40 నాటౌట్) దూకుడుగా ఆడారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్యా(2/45),ట్రెంట్ బౌల్ట్(2/57) రెండేసి వికెట్లు తీయగా.. విజ్ఞేష్ పుతుర్‌కు ఓ వికెట్ దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా(0/29)పొదుపుగా బౌలింగ్ చేశాడు.అనంతరం లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 209 పరుగులు చేసింది. తిలక్ వర్మ(29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. హార్దిక్ పాండ్యా(15 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఆర్‌సీబీ బౌలర్లలో యశ్ దయాల్(2/46), జోష్ హజెల్ వుడ్(2/37) రెండేసి వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు. ఆఖరి ఓవర్‌లోనే కృనాల్ పాండ్యా 4 వికెట్లు తీయడం గమనార్హం. కీలక సమయంలో తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా ఔటవ్వడం ముంబై ఇండియన్స్ పతనాన్ని శాసించింది. భారీ లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించిన రోహిత్ శర్మ(17).. యశ్ దయాల్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ వెంటనే మరో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(17)ను హజెల్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. విల్ జాక్స్(28) సాయంతో సూర్యకుమార్ యాదవ్(28) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. దాంతో పవర్ ప్లేలో ముంబై 2 వికెట్లకు 54 పరుగులు చేసేంది. విల్ జాక్స్(22)ను కృనాల్ పాండ్యా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి 41 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. సూర్యకుమార్ యాదవ్ ఇచ్చిన రెండు సునాయస క్యాచ్‌లను ఆర్‌సీబీ బౌలర్లు నేలపాలు చేశారు. భారీ షాట్లు ఆడేందుకు తెగ ఇబ్బంది పడిన సూర్య.. యశ్ దయాల్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో ముంబై ఇండియన్స్ 99 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. భారీ సిక్సర్లతో ఆర్‌సీబీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. దాంతో ముంబై స్కోర్ బోర్డు దూసుకెళ్లింది. ఈ క్రమంలో తిలక్ వర్మ 26 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 99 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని భువనేశ్వర్ కుమార్ విడదీసాడు. తిలక్ వర్మను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. 19వ ఓవర్‌లో హజెల్ వుడ్.. హార్దిక్ పాండ్యాను ఔట్ చేసి మ్యాచ్‌ను ఆర్‌సీబీ వైపు మలుపు తిప్పాడు. ఆఖరి ఓవర్‌లో ముంబై విజయానికి 19 పరుగులు అవసరమవ్వగా.. కృనాల్ పాండ్యా తొలి రెండు బంతులకు మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్‌లను పెవిలియన్ చేర్చాడు. నాలుగో బంతిని నమన్ ధిర్ బౌండరీ తరలించడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ అతన్ని కృనాల్ పాండ్యా ఔట్ చేయడంతో ఆర్‌సీబీ విజయం లాంఛనమైంది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీకి ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్(4)ను తొలి ఓవర్‌లోనే ట్రెంట్ బౌల్ట్ క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన పడిక్కల్ తొలి బంతినే బౌండరీగా తరలించాడు. కోహ్లి కూడా బౌండరీలతో విరుచుకుపడటంతో ఆర్‌సీబీ స్కోర్ బోర్డు పరుగెత్తింది. బుమ్రా బౌలింగ్‌లో ఓవర్ డీప్ మిడ్ వికెట్ దిశగా విరాట్ కోహ్లి కొట్టిన సిక్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ ఇద్దరూ పోటాపడి బౌండరీలు బాదడంతో ఆర్‌సీబీ పవర్ ప్లేలోనే వికెట్ నష్టానికి 73 పరుగులు చేసింది. పవర్ ప్లే అనంతరం స్పిన్నర్లు రావడంతో ఈ జోడీ దూకుడు తగ్గింది. విజ్ఞేష్ పుతుర్ బౌలింగ్‌లో స్లాగ్ స్వీప్‌తో విరాట్ కోహ్లి సిక్స్ బాది 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి పడిక్కల్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 91 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మిచెల్ సాంట్నర్, బుమ్రా కట్టడిగా బౌలింగ్ చేయడంతో ఆర్‌సీబీ పరుగుల వేగం తగ్గింది. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో బౌండరీ బాది టచ్‌లోకి వచ్చిన పటీదార్.. సాంట్నర్‌పై విరుచుకుపడ్డాడు. అతని బౌలింగ్‌లో రెండు సిక్స్‌లతో పాటు ఓ బౌండరీ బాది 20 పరుగులు పిండుకున్నాడు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో కోహ్లి, లివింగ్ స్టోన్(0) వెనుదిరిగినా.. జితేశ్ శర్మతో కలిసి చెలరేగాడు. జితేశ్ శర్మ సైతం భారీ షాట్లు కొట్టడంతో ఆర్‌సీబీ స్కోర్ బోర్డు పరుగెత్తింది.

హార్దిక్ పాండ్యా వేసిన 17వ ఓవర్‌లో రజత్ పటీదార్ వరుసగా 6, 6, 4 కొట్టగా.. జితేష్ శర్మ బౌండరీ బాదాడు. దాంతో 23 పరుగులు వచ్చాయి. ఈ క్రమంలో రజత్ పటీదార్ 25 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. బుమ్రా వేసిన 18వ ఓవర్‌లో భారీ సిక్సర్ బాదిన జితేశ్ శర్మ.. బౌల్ట్ బౌలింగ్‌లో మరో రెండు సిక్స్‌లు కొట్టాడు. ఆఖరి ఓవర్‌లో బుమ్రా ఒకే ఒక్క సిక్స్ ఇవ్వడంతో ఆర్‌సీబీ 221 పరుగులు చేయగలిగింది. జితేశ్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆర్‌సీబీ భారీ లక్ష్యం నమోదైంది. జితేశ్ శర్మ బ్యాటింగే ఈ మ్యాచ్‌కు గేమ్ ఛేంజింగ్ మూమెంటమ్‌గా నిలిచింది.





# ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్‌గా హ్యారి బ్రూక్


**ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు. యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ కు వన్డేలు, టీ20ల్లో సారథ్య బాధ్యతలను ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అప్పగిస్తూ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇంగ్లాండ్ పేలవ ప్రదర్శన చేసింది. ఈ క్రమంలో నైతిక బాధ్యత వహిస్తూ జోస్ బట్లర్ కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ నేపథ్యంలో హ్యారీ బ్రూక్‌ను వైట్ బాల్(పరిమిత ఓవర్ల క్రికెట్) కెప్టెన్‌గా నియమించారు. హ్యారీ బ్రూక్ 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన నాటి నుంచే ఇంగ్లండ్ భవిష్యత్ కెప్టెన్ గా ముందుకు సాగాడు. హ్యారీ బ్రూక్ ఇప్పటికే వన్డేలు, టీ20ల్లో వైస్ కెప్టెన్ గా వ్యవహరించాడు.**

2024లోనే జోస్ బట్లర్ వారసుడిగా హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు. హ్యారీ బ్రూక్ ఇంగ్లాండ్ తరపున అన్ని ఫార్మాట్లలో ఆడుతున్నాడని తెలిసిందే.2024లో ఆస్ట్రేలియాతో జరిగిన స్వదేశీ వన్డేలకు జోస్ బట్లర్ లేనప్పుడు జట్టుకు నాయకత్వం వహించాడు.కెప్టెన్ అయిన తర్వాత హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. ఇంగ్లాండ్ వైట్ బాల్ జట్టుకు కెప్టెన్ కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. చిన్నప్పుడు బర్లీ వార్ఫెడేల్‌లో క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి యార్క్‌షైర్ కు ప్రాతినిధ్యం వహించాలని, ఇంగ్లాండ్ తరపున ఆడాలని, ఒకరోజు జట్టుకు కెప్టెన్ గా ఉండాలని కలలు కన్నానని.. ఇప్పుడు ఆ అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నాడు. అడుగడుగున తనకు మద్దతు ఇచ్చిన కుటుంబానికి, కోచ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నాడు. వారు తనపై ఉంచిన నమ్మకం చాలా తేడాను తెచ్చిపెట్టిందన్నారు. వారు లేకుండా తాను ఈ స్థితిలో ఉండేవాడిని కాదన్నాడు. ఇంగ్లాండ్ జట్టును ముందుకు తీసుకెళ్లడానికి.. సిరీస్‌లు, ప్రపంచ కప్ లు , కీలక టోర్నమెంట్లు గెలుచుకునే దిశగా కృషి చేస్తానని అన్నాడు.26 ఏళ్ల హ్యారీ బ్రూక్ తన కెరీర్లో ఇప్పటివరకు ఇంగ్లాండ్ తరపున 24 టెస్టులు, 26 వన్డేలు, 44 టీ20 మ్యాచ్ లు ఆడాడు. టెస్టులలో బ్రూక్ 58.5 సగటుతో బ్యాటింగ్ చేస్తూ 2281 పరుగులు చేశాడు. అతను టెస్టుల్లో 8 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో బ్రూక్ ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీల సాయంతో 816 పరుగులు చేశాడు. టీ20ల్లో హ్యారీ బ్రూక్ 798 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ సెంచరీలు ఉన్నాయి.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇంగ్లాండ్ కొత్త కెప్టెన్ హ్యారీ బ్రూక్ పై రెండేళ్ల నిషేధం విధించింది. ఐపీఎల్ 2025 మెగావేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.6.25 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ.. ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ తన పేరును పోటీ నుంచి ఉపసంహరించుకున్న తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఒక ఆటగాడిని వేలంలో కొనుగోలు చేసి ఆపై ఎటువంటి గాయం లేకుండా వైదొలగాలని నిర్ణయించుకుంటే అతనపై రెండేళ్ల నిషేధం విధించబడుతుంది.



# ఇషాంత్ శర్మకు భారీ జరిమానా!

గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఇషాంత్‌కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. అలాగే ఓ డీమెరిట్ పాయింట్‌ను కేటాయించింది. ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. “ఇషాంత్ శర్మ ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును అంగీకరించాడు. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు” అని బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.కాగా, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లలకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.కాగా, ఇషాంత్ శర్మను గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ మెగావేలంలో రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాంత్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చేశాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.కాగా, ఐపీఎల్‌లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను గుజరాత్ టైటాన్స్ చిత్తు చేసింది. ఎస్‌ఆర్ హైచ్ నిర్దేశించిన 153 పరుగులు లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గిల్ (61లిబీ 43 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధశతకంతో అదరగొట్టాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన వాషింగ్టన్ సుందర్ (49బీ 29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. రూథర్ ఫోర్డ్ (35లిబీ 16 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ బౌలర్లలో షమీ 2, కమిన్స్ ఒక వికెట్ పడగొట్టారు.



# వివాదంలో ఇరుక్కున్న అశ్విన్..

ఐపీఎల్ 2025లో ఎన్నో అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. ఆశించినంత స్థాయిలో ఆడట్లేదు. బౌలింగ్ లో అశ్విన్ సగటు 40 ఉండగా, ఎకానమీ రేటు 9కి పైగా ఉంది. దీంతో అతడిపై విమర్శలు గట్టిగానే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అశ్విన్ మరో కొత్త వివాదంలోకి చిక్కుకున్నాడు. దీంతో విమర్శలు మరింత ఎక్కువై.. అశ్విన్ పై ఒత్తిడి ఎక్కువైపోయింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో అశ్విన్ మాత్రమే కాదు మొత్తం సీఎస్కే మొత్తం జట్టు కూడా పేలవ ప్రదర్శన చేస్తోంది. ఇప్పటి వరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో ఓడింది. పాయింట్ల పట్టికలో కూడా కిందకి పడిపోయింది. జట్టులోని కీలక బ్యాటర్లంతా చేతులెత్తేస్తున్నారు. కేవలం ఆ జట్టులోని స్పిన్నర్ నూర్ అహ్మద్ మాత్రమే



రాణిస్తున్నాడు. జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. కానీ అశ్విన్ కు చెందిన యూట్యూబ్ ఛానల్ మాత్రం నూర్ అహ్మద్ పై తీవ్ర విమర్శలు చేసి వివాదంలో ఇరుక్కుంది. ఇటీవలే ఏప్రిల్ 5న ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులో ఓడిపోయింది. అప్పుడు రవించంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌లో ఒక ప్యానలిస్టు.. నూర్‌పై ఇష్టమొచ్చి మాట్లాడాడు. అసలు అతడిని కొనుగోలు చేయాల్సింది కాదని తీవ్ర పేర్కొన్నాడు. దీంతో రవిచంద్రన్ తో పాటు అతడి ఛానల్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత అశ్విన్ ఛానల్.. ఈ విషయంపై వివరణ ఇచ్చింది. ఇకపై చెన్నై మ్యాచ్‌ల కవరేజీకి దూరంగా ఉంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అశ్విన్‌కు ఈ విమర్శలకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించింది.

# 2023లోనే ధోనీ రిటైర్ అవ్వాల్సింది

## మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి పెద్ద చర్చే జరుగుతోంది. మిస్టర్ కూల్‌కు ఇదే ఆఖరి ఐపీఎల్ ఎడిషన్ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో ధోనీ క్రికెట్ రిటైర్మెంట్ అంశంపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశాడు. 2023లో చెన్నై ఐపీఎల్ టైటిల్ గెలిచినప్పుడే ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ధోనీ వేగంగా పరుగులు చేయడంలో విఫలమవుతున్నాడు. ఈ నేపథ్యంలో మనోజ్ వ్యాఖ్యలు చేశాడు. ‘నేను కొంచెం కఠినంగా మాట్లాడితే క్షమించండి.చెన్నై 2023 ఐపీఎల్ టైటిల్ నెగ్గినప్పుడే రిటైర్ అయ్యి ఉండాల్సింది. క్రికెట్‌కు వీడ్కోలు చెప్పడానికి అదే మంచి సమయం. ఎన్నో ఏళ్లుగా ధోనీపై అభిమానులు పెంచుకున్న నమ్మకం, గౌరవం కూడా తగ్గిపోయాయి. చెన్నై అభిమానులు ఎలా స్పందిస్తున్నారో చూడండి. రోడ్లపైకి వచ్చి ధోనీ గురించి ఇంటర్వ్యూలు ఇస్తున్నారు’ అని తివారీ వ్యాఖ్యానించాడు.అయితే శనివారం ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌కు ఎన్నడూ లేని విధంగా ధోనీ తల్లిదండ్రులు సైతం హాజరయ్యారు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ధోనీ తన రిటైర్మెంట్ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని పేర్కొన్నాడు.‘ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి. ఇంకా ఆడాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల టైమ్ ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తుందనిపిస్తే ఆడతా. ‘ఇక చాలు’ అని అనిపించేంతవరకు కొనసాగుతాను’ అని ధోనీ క్లారిటీ ఇచ్చేశాడు. కాగా, ఈ సీజన్‌లో చెన్నై నాలుగింట్లో మూడు మ్యాచ్‌ల్లో ఓడింది. తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న చండీగడ్ వేదికగా జరగనుంది.



## ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్

మరోసారి నెట్టింట ఫొటోలు చక్కర్లు గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే



వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.

## 'దండోరా' సెకండ్ షెడ్యూల్ ప్రారంభం.. షూటింగ్‌లో పాల్గొంటున్న విలక్షణ నటుడు శివాజీ

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించింది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ నటుడు శివాజీ పాల్గొంటున్నారు. నైంటీస్, కోర్ట్ వంటి డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకులను అలరించిన ఈ వెర్సటైల్ యాక్టర్ ఇప్పుడు దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారు.


రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ బీట్ వీడియోకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు..ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, గ్యారీ బి.హెచ్ ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ స్టీవ్‌సన్ పెరెజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.



## 'సీతా పయనం' మూవీ నుంచి పవన్ గా ధృవ సర్జా పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

### ప్రస్తుతం హైదరాబాద్ లో జరిగే షెడ్యూల్ లో పాల్గొంటున్న ధ్రువ సర్జా.

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు ధ్రువ సర్జా పవర్ ఫుల్ పాత్ర పోషించడానికి ప్రాజెక్ట్ లోకి వచ్చారు. శ్రీరామ నవమి సందర్భంగా ధ్రువ సర్జా ఫస్ట్ లుక్‌ను నిర్మాతలు రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ధృవ పొడవాటి, జుట్టు, గడ్డంతో మాస్ అప్పీల్ లో కనిపించారు. హనుమంతుని పేర్లలో ఒకటైన పవన్ పాత్ర అతని మెడలో రుద్రాక్ష మాలతో పరిచయం చేయబడింది, ఇది అతని పవర్ ఫుల్ నేచర్ ని ప్రజెంట్ చేస్తోంది. అర్జున్ సర్జా తన విశిష్టమైన ఫిల్మ్ మేకింగ్ అనుభవంతో, కమర్షియల్ అంశాలతో కూడిన అద్భుతమైన కథను రూపొందించారు. ఈ చిత్రానికి నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. జి బాలమురుగన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయూబ్ ఖాన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ జరుగుతోంది. ధ్రువ సర్జా షూటింగ్‌లో చురుకుగా పాల్గొంటున్నారు.



## మైత్రి మూవీ మేకర్స్ ప్రౌడ్లీ ప్రజెంట్స్ అజిత్ కుమార్ - అధిక్ రవిచంద్రన్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' పవర్ ఫుల్ హై-ఆక్టేన్ యాక్షన్ తెలుగు ట్రైలర్ రిలీజ్



ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ హీరో గా నిర్మించిన మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. టి-సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హై-ప్రొఫైల్ మూవీ ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్ ని రిలీజ్ చేశారు

హీరో అజిత్‌ను డిఫరెంట్ అవతార్స్ లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసి ట్రైలర్ అదిరిపోయింది. తన కొడుకును కాపాడుకోవడానికి తన వైలెంట్ పాస్ట్ కి తిరిగి వచ్చే పాత్రలో అజిత్ క్యారెక్టరైజేషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా వుండబోతోంది సూచిస్తోంది.

డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్, అజిత్ స్వాగ్ ని మెస్మరైజింగ్ గా ప్రజెంట్ చేశారు. ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, పవర్ ఫుల్ డైలాగ్స్, యాక్షన్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. ట్రైలర్ లో త్రిష కృష్ణన్, అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు.అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, GV ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రొడక్షన్ వాల్యూస్ చాలా గ్రాండియర్ గా వున్నాయి. అద్భుతమైన యాక్షన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లతో గుడ్ బ్యాడ్ అగ్లీ ఆడియన్స్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఇవ్వబోతుందని ఈ యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ అంచనాలని మరింతగా పెంచింది.

## సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, సుభాష్ చంద్ర, రెడ్ పప్పెట్ ప్రొడక్షన్ నంబర్ 1 టైటిల్ 'గోదారి గట్టుపైన'

మేమ్ ఫేమస్ తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్, ఒక ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్ తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. MR ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఈరోజు, నిర్మాతలు ఈ సినిమా టైటిల్ 'గోదారి గట్టుపైన'ను రివిల్ చేశారు, ఇది సంక్రాంతికి వస్తున్నాం లోని హిట్ పాట ద్వారా ఇప్పటికే ప్రజాదరణ పొందిన టైటిల్. టైటిల్ లోగో విజువల్ ఎట్రాక్టివ్ గా వుంది, పోస్టర్ ప్రశాంతమైన గోదావరి ప్రాంతాన్ని అందంగా ప్రజెంట్ చేసింది . టైటిల్, పోస్టర్ రెండింటి డిజైన్ ప్లజెంట్ గా వుంది.

"ఒక చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి నది ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో? మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. రిలాక్స్‌గా, అందమైన భావోద్వేగాలతో నిండి ఉంటుంది. గోదావరి జిల్లాల వేల్పూరు,



రేలంగి, భీమవరం నేపథ్యంలో సెట్ చేయబడిన స్వచ్ఛమైన చిత్రానికి గోదారి గట్టుపైన అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు సినిమా విజువల్ గ్రాండియర్ లో పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి" అని చిత్ర దర్శకుడు చెప్పారు. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ వంటి ప్రముఖ తారాగణం ఉంది. వీరందరూ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సాయి సంతోష్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, నాగ వంశీ కృష్ణ సంగీతం సమకూరుస్తున్నారు, ప్రవల్య ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు, అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, నాగార్జున తాళ్లపల్లి సౌండ్ డిజైనర్. ప్రస్తుతం గోదారి గట్టుపైన షూటింగ్ జరుపుకుంటోంది. తారాగణం: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వివా రాఘవ్,రోహిత్ కృష్ణ వర్మ



## ఉత్కంఠను కలిగించే మర్డర్ మిస్టరీ 'తత్వం' ఫస్ట్‌లుక్ విడుదల

### తత్వం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన ప్రముఖ దర్శకుడు మారుతి, కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్

కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి, కల్ట్ చిత్రాల నిర్మాత ఎస్‌కేఎన్ తమ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి చిత్రబృందానికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ " మా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన మారుతి, ఎస్‌కేఎన్‌లకు మా ధన్యవాదాలు. పెళ్లి చూపుల కోసమని ఓ గ్రామానికి వెళ్లిన హీరో, ఆ ఊరిలో జరిగిన హత్యల కేసులో ఎలా ఇరుక్కున్నాడు? ఆ కేసుల నుంచి ఎలా బయటపడ్డాడు? ఈ పరిణామాల మధ్యలో అతను తెలుసుకున్న తత్వం ఏమిటి? అనేది ఈ చిత్ర కథ. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా, ఆసక్తిగా ఉంటుంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ " ఈతరం ప్రేక్షకులకు కావాలసిన అంశాలతో పాటు సినిమా చూసేటప్పుడు ఉండే ఉత్కంఠ ఈ చిత్రంలో ఉంటుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది. మా పోస్టర్‌ను విడుదల చేసిన మారుతి, ఎస్‌కేఎన్‌లకు మా థ్యాంక్స్ చెబుతున్నాం. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా సినిమా తప్పకుండా నచ్చుతుంది' అన్నారు.

## గీతానంద్-మిత్రా శర్మ ప్రధాన పాత్రల్లో రోమ్ కామ్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న వర్జిన్ బాయ్స్!

ఈ సమ్మర్ సీజన్‌లో ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'వర్జిన్ బాయ్స్' సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. గీతానంద్-మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించే కథాంశంతో హాట్ టాపిక్‌గా మారింది. స్మరణ్ సాయి, మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు.




సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్న శైలిలో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. పోస్టర్ చూస్తుంటే చాలా క్రేజీ వైబ్స్ వస్తున్నాయి. ఈ పోస్టర్ లో అమ్మాయి పెదాలపై ఒకరు కలర్‌ఫుల్ షార్ట్స్‌లో, మరొకరు స్కేట్‌బోర్డ్‌తో, మరోకరు మ్యాగజైన్‌తో నవ్వుతూ కనిపించడం ఈ సినిమా యొక్క హాస్య రాగాన్ని సూచిస్తోంది. 'బ్రో.. ఆర్ యు వర్జిన్?' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా యువతలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా రూపొందుతోందని తెలుస్తోంది. ఈ చిత్రం భారీ ఎత్తున ప్రమోషన్‌లు చేస్తోంది. ఈ సమ్మర్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యువకుల మధ్య నడిచే రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించే అవకాశం ఉంది.మొత్తానికి పోస్టర్ అంచనాలను పెంచేసింది. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమా భారీ హిట్ కానుందని తెలుస్తుంది. త్వరలో రిలీజ్ డేట్ పై క్లారిటీ రానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756